SOOTHING & REFRESHING Kalapi ROSE & VETIVER TALCUM POWDER
KALAPI INDUSTRIES, BOMBAY 2

316633

ఆంధ్రపత్రిక.

మద్రాసురేసులు
1945—46
డిశంబరు కిటింగు
26-12-45 బుధవారము
కే. టి. గోల్డీ
మెమోరియల్ కప్
వి. యి. కప్
29-12-45 శనివారము
గ్రూ వర్డ్సు కప్
కిర్లాంపూడి కప్

The Andhra Patrika, Madras. | Regd. No. 1118. Vol 32. MONDAY. 24th December, 1945. No. 221. వెల ఒకఅణా. | Founder : K. Nageswara Rao

'రెండు సంవత్సరాలలో మనకు స్వరాజ్యం'

లభించి తీరుతుందని నెహ్రూ నమ్మకం

ప్రజల రక్షింపజాలని ప్రభుత్వాన్ని త్రోసివేయమని హెచ్చరిక

సెరాజ్‌గంజ్, డిసెంబరు 21: "స్వరాజ్యము ఒకటిరెండు సంవత్సరములలో వచ్చును. ఈ స్వరాజ్యము హిందువుల స్వరాజ్యముగా వుండదు. మహమ్మదీయుల స్వరాజ్యముగా వుండదు. క్రైస్తవుల స్వరాజ్యముగా వుండదు. భారతదేశములో యేర్పడు స్వరాజ్యప్రభుత్వము ప్రజాసత్తాక ప్రభుత్వముగా వుండును. ఈప్రభుత్వములో ప్రతివానికూర్కు రక్షింపబడును." అని సెరాజ్‌గంజ్‌లో జరిగిన బ్రహ్మాండమైన సభలో నపన్యసించుచు పండిత జవహర్‌లాల్‌గారు చెప్పిరి. ఆసామ్‌పర్యటనానంతరము కలకత్తా తిరిగి వెళ్లుచు యిచ్చట పండితుడు ఒకగంటపైగా ఆగెను. దాదాపు 10 వేల మంది ప్రజలు వారికి ఘనమగు స్వాగత మొసంగిరి. పండితుడు సభాస్థలమునకు వచ్చినప్పుడు వందేమాతరం, జై హింద్ నినాదములు, శంఖధ్వానములు మిన్నుముట్టెను.

అనేక లక్షలమంది ప్రజలను బలిగొన్న బెంగాలు క్షామము విషయమై ప్రస్తావించుచు ప్రజలను రక్షింపజాలని యే ప్రభుత్వము నైనను పారద్రోలవలసినదని పండిత నెహ్రూగారు తన జేశ్థులను కోరిరి.

అనాచరణీయమగు సిద్ధాంతము

'హిందూ మహాసభ' ముస్లిమ్‌లీగు సాంఘిక సంస్థలు. వానిలో సంపన్నుల ప్రాబల్యము విశేషముగానున్నది. ఈ సంస్థలలో నేదియు గతసారి దేశములో ప్రారంభమైన రాజకీయోద్యమమునకు లేశమాత్రమైనను తోడ్పడియుండలేదు. పాకిస్థాను కావలెనని లీగువారు ఘోషించుచున్నారు. కాని ఈ పాకిస్థాను సిద్ధాంతము ఆచరణయోగ్యమైనదేమాత్రమూ కాదు, అని పండితుడు చెప్పెను.

రాబోవు ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకు వొట్లిస్తవలసినదని నెహ్రూగారు సభా సదులను కోరిరి. కాంగ్రెసు బీదల యొక్కయు కార్మిక కర్షక మహాజనము యొక్కయు సంస్థయని పండితుడు చెప్పెను.

సుర్మా మెయిలులో తన బండిలో నుండిగూడ పండిత నెహ్రూగారు కాంగ్రెస్ వర్కర్లను ఉద్బోధించుచు ఉపన్యసించిరి. (అ. ప్రె.)

బ్రిటిష్‌వారంటే ఇండొనీసియన్లలో విద్వేషజ్వాల ప్రజ్వరిల్లుతోంది

క్రామత్‌లో మళ్లీ యుద్ధం రేగింది

బటేవియా, డిసెంబరు 22: నెదర్లాండ్స్ ఈస్టు ఇండీస్ రెప్రిసెంట్ గవర్నర్ జనరల్ డాక్టర్ హాన్‌మూక్ నెలరోజులక్రిందట ఫలితంగా ఇండోనేషియా పరిస్థితిలో ప్రధానమైన పరిణామాలు కలుగవచ్చునని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాశాడు.

అది అటుండగా, ఇటు ఇండోనేషియన్లలో, తాము కనక ప్రతిఘటన మానుకొనేట్లయితే డచ్చివారు దేశాన్ని తిరిగి ఆక్రమించుకునే అవకాశం ఏర్పడవచ్చునన్నభయం హెచ్చుతోంది. అందువల్లనే వారు తమ ప్రచారంలో మిత్రరాజ్యాలు జోక్యం చేసుకోవలసిన అవశ్యకతను పదే పదే నొక్కి చెప్తున్నారు.

ఇండోనేషియన్లలో బ్రిటిష్‌వారంటే విద్వేషం ప్రబలుతోంది. బ్రిటిష్‌వారు, ఇప్పుడు తమ పెత్తనంలో ఉన్న రెండు ప్రదేశాలనూ, ఇకముందు తమ పెత్తనం కిందికి వచ్చే ప్రదేశాలనూకూడా తుదకు డచ్చివారికి అప్పగిస్తారన్న విశ్వాసమే అందుకు కారణం.

క్రామత్‌లో యుద్ధరంగం

బటేవియాదక్షిణశివార్లలోని క్రామత్‌లో గడచిన 36 గంటలలో ఉండి ఉండి యుద్ధం జరుగుతోంది. ఇవ్వాళ బ్రిటిష్ టాంకులు రంగంలో దిగాయి.

రాత్రల్లా జిల్లా అంతటా కాల్పులు జరుగుతూనే ఉన్నాయి.

బటేవియాలో శాంతిభద్రతలు కాపాడడంలో రోజూరు ముగ్గురు నలుగురు చావడం, చాలామంది గాయపడడం జరుగుతోందని బ్రిటిషు అధికార వర్గాలన్నట్లు డచ్చివార్తాసంస్థ ప్రకటించింది.

సెమరాంగ్ హార్బర్‌లోని బ్రిటిషు యుద్ధనౌకమీద తుపాకులు ఇవ్వాళ మళ్ళీ కాల్పులు సాగించాయి. ఇంకా దిగువను సురబాయానుంచి బయలుదేరిన మిత్రసేనలు 15 మైళ్ళ దూరంలో ఒకస్థానం చేరాయి. వంతెనలు పడిపోవడంవల్ల వాటి ప్రయాణానికి ఆటంకం కలిగింది.

బూటెన్ జార్గ్‌లోకూడా గతవారం మళ్లా ఉండి ఉండి యుద్ధం జరిగింది.

ఉత్తర బాండోయెంగ్‌లో నిన్నటి రెండు ఘూర్కా పటాలాలు సమృద్ధిగా ఆయుధాలు కలిగి సుశిక్షితులైన 1700 మంది ఇండోనేషియన్లతో తలపడినాయి. ఇండోనేషియన్లు ఒకచోట మార్గావరోధం ఏర్పరచి దానిని సంరక్షింపుచూనారు. మిత్ర విమానాలు ఆ ఆవరోధాన్ని తుత్తునియలు చేశాయి.

బాండోయెంగ్ సమీపంలో ఒక పరిచేనులో 12 గురు యూరేషియన్ల శవాలు కనిపించాయి. వాళ్ళచేతులు కట్టబడి, గొంతులుకోయబడి ఉన్నాయి.

ఉత్తర సుమత్రాలోనిమెడాన్‌లో మిత్రసేనలు ఇండోనేషియా అతివాదుల కార్యాలయంమీదికి దండెత్తిపోగా చేతిబాంబులూ, మందు సామానూ కనిపించాయి.

శాంతియుత సంప్రతింపుల ద్వారా పరిష్కారంకావాలి

ఇండోనేషియా సమస్యను శాంతియుత సంప్రతింపుల ద్వారా పరిష్కరించవలసి తమ అభిమతమని డచ్చి ప్రభుత్వం అమెరికా రాజ్యాంగశాఖవారు బుధవారంనాడు చేసిన ప్రకటనకు ప్రత్యుత్తరమిచ్చింది.

ప్రత్యేకంగా ఏర్పరచబోతున్న పారాట్రూపదళంలో చేరేందుకు వాలంటీర్లు కావాలని జావాలోని బ్రిటిష్ ప్రధాన కార్యాలయంవారు ఒక ప్రకటనచేశారు.

'ఇండొనేషియన్లను క్రూరంగా అణచివేస్తున్నారు'

ఇండోనేషియన్లను క్రూరంగా అణచివేస్తున్నారనీ, భారతదేశంలో ప్రజా ఉద్యమాన్ని చీలదీయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ బ్రిటిషు కమ్యూనిస్టుల పత్రిక 'డెయిలీవర్కర్' వ్రాసింది.

క్లెమెంట్ ఆట్లీ నాయకత్వాన లేబర్ పార్టీ ప్రభుత్వం ఏర్పడినతర్వాత గడచిన మూడు మాసాలలో బ్రిటిషు వార్తల మెంటు కార్యకలాపాలను సమీక్షిస్తూ ఆపత్రిక ఆట్లీ వ్రాసింది.

అజెర్ బైజాన్‌లోకి వెళ్లేందుకు ఆటంకం

సోవియట్లు అనుమతించడం లేదు

ప్రధాని హకీమా రాజీనామా ఇస్తాడా?

టెహరాన్, డిసెంబర్ 23: అమెరికా రాజ్యాంగ శాఖకు చెందిన ప్రాచ్య దేశాల ఉపశాఖ అధిపతి హార్టోన్ మైనర్ అజెర్ బైజాన్ పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికిగాను 15 రోజుల క్రితం టెహరాన్ వచ్చాడు. ఇంతవరకూ సోవియట్ అధికారులవద్దనుంచి ఆయన ఆ ప్రాంతానికి పోవడానికి అనుమతిరాలేదు. ఇట్లాగే 6 గురు బ్రిటిషు, అమెరికన్ పత్రికావిలేఖరులుకూడా అనుమతి అడిగారు. వారికీ అనుమతి రాలేదు.

టాబ్రిజ్‌లో డెమోక్రాట్‌లకు లొంగిపోయిన ఇరాన్ సేనకు చెందిన ఉద్యోగులు మరి 34 గురు ఇవ్వాళ టెహరాన్ చేరారు.

విదేశాంగమంత్రి అక్కర్లేదు

ఇరాన్‌లోని 'తుదేహ్' పక్షంవారి పత్రిక 'రహబార్' ఇవ్వాళ అజెర్ బైజాన్ స్వతంత్రపక్షంవారు ఎన్నుకున్న మంత్రుల పేర్ల జాబితాను ప్రకటించింది. తాము ఇరాన్‌నుంచి విడిపోవడంలేదు. కనుక తమకు వేరే విదేశాంగమంత్రి అక్కర్లేదనీ, ఇరాన్ విదేశాంగమంత్రియే తమ విదేశాంగమంత్రి అనీ డెమోక్రాట్లు ప్రకటించినట్లు కూడా ఆపత్రిక ప్రచురించింది.

ఇరాన్ అంతర్దేశమంత్రి రాజీనామా ఇవ్వలేదు

ఇరాన్ అంతర్దేశమంత్రిభాలీమహీమా, తాను రాజీనామా ఇచ్చినట్లు వెలువడిన వార్త అబద్ధమని ప్రకటించాడు.

ఇప్పుడు ప్రధాని హకీమా రాజీనామా ఇస్తాడనీ, తర్వాత ఫహీమాకి స్థానంలేకుండా కొత్త మంత్రివర్గం ఏర్పాటుచేస్తాడనీ వదంతిగా వుంది.

బ్రెటన్‌వుడ్స్ ఆర్థిక ఒడంబడిక

ఇండియా ప్రభుత్వ అంగీకారం

వాషింగటన్, డిసెంబరు 22: బ్రెటన్ వుడ్స్‌బాంకు, ఫండ్‌కు సంబంధించిన ఒప్పంద పత్రం మీద తమ తరఫున సంతకం చేయవలసిందిగా ఇండియా ప్రభుత్వం ఇక్కడి యేజెంటు జనరల్ బాడ్‌పాయ్‌ని ఆదేశించింది. ఈ నెల 27 వ తేదీన సంతకం చేస్తారు.

రంగా తంతి

నిడుబ్రోలు, డిసెంబరు 22: బ్రెటన్ వుడ్స్ ఆర్థిక ఒడంబడికపై కేంద్ర శాసన సభలో సంప్రతించకుండా సంతకం చేయడానికి ప్రస్తుత ఇండియా ప్రభుత్వానికి అధికారంలేదని ఆచార్య రంగాగారు ఇండియా ప్రభుత్వ ఆర్థిక సభ్యుడు సర్. ఆర్చిబాల్డు రోలాండుకు తంతి ఇచ్చారు. కేంద్ర శాసనసభ ఈ విషయమై ఆలోచించేవరకూ ఇండియా ప్రభుత్వం ఈ ప్రమేయాన్ని తలపెట్టకూడదని కూడా తెలియజేశాడు.

అసఫ్ ఆలీ రాయబారం విఫలమయినదా?

రాజగోపాలాచారిగారికి కేంద్ర శాసనసభకు వెళ్లవలసిందని సూచన

చెన్నపురి, డిసెంబరు 23: గత అక్టోబరులో కేంద్ర శాసనసభకు కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయించిన సమయమందు రాజగోపాలాచారిగారు కాంగ్రెస్ అభ్యర్థిగా కేంద్రశాసన సభకు వెళ్లటం యుక్తమని సర్దార్ పటేల్‌గారు నాడార్‌గారి ద్వారా రాజగోపాలాచారిగారికి పంపిన సూచనకే తిరిగి అసఫాలీగారి ద్వారా అందచేసినట్లు రూఢిగా తెలుస్తోంది. ఇందునిమిత్తం ఇప్పుడు ఎన్నుకోబడిన ఒక సభ్యునిచేత రాజీనామా ఇప్పించి ఆస్థానానికి రాజగోపాలాచారిగారిని పంపించినట్లయితే తమిళకాంగ్రెసు విభేదాలు తొలగవచ్చునని సూచించినట్లుగూడా తెలుస్తోంది. కాని అక్టోబరులో రాజగోపాలాచారికి నాడార్‌గారు ఈ సూచన అందచేసినపుడు అయితే ప్రధానిత్వం లేకపోతే కంబరామాయణం తప్ప నన్ను కేంద్ర శాసనసభలో పాతవెయ్యటానికి ఒప్పుకుంటానా అని నిరాకరించారు. ఇప్పుడు ఆఖరికి ఇదికూడా పోయిందేమోనని ఒప్పుకొనే మొగ్గులో ఉన్నట్లుంది. కాని కామరాజ నాడార్ ప్రభృతులు అప్పుడు చెబితే వినక ఇప్పుడు ఎన్నిక జరిగి అంతాఅయింతర్వాత మళ్లీతిరగవేడటానికి అంతసుముఖులుగా లేనట్లుఉన్నది. కాని అసఫాలీగారి వత్తిమీద అంగీకరించవచ్చు. అయితే 'రాజగోపాలాచారిగారే కేంద్రశాసనసభలో కేవలం అనుచర మాత్రుడుగా ఉండటానికి ఇక్కడ రాష్ట్రంలో లాగానే అనంగీకారం తెలుపుతున్నట్లు అనుకుంటున్నారు. అందువల్ల అసఫాలీ రాయబారం ఇంచుమించు విఫలమైందనే చెప్పవచ్చు.

అసఫాలీగారు ఈ రాత్రి నాడార్ భక్తవత్సలంగార్లను చూస్తున్నారు. అప్పటికి ఖండితంగా విషయం తేలుతుంది. నాడార్ ప్రభృతులు తమకే జయమైనట్లు సంతోషంగా కనిపించారు. కన్నెమెరా నుంచి నాడార్‌గారు భక్తవత్సలంగారలు వస్తుండగా ఆంధ్రపత్రిక ప్రతినిధి అడగ్గా చెప్పదగిందిలేదన్నారు. అసఫాలీగారు గూడా ప్రత్యేకం చెప్పతగిందిలేదన్నారు.

తమిళనాడు కాంగ్రెసు కార్యసంఘం వారు నేడు సమావేశమై తిరుచంగోడు ఎన్నికను రద్దు చేస్తూ అసఫాలీఇచ్చిన తీర్పును చర్చించటానికి సమావేశం కానున్నారు. ఎన్నిక విచారణ సంఘాన్ని నిర్మించే వ్యవహారం ఆ ఎన్నిక సవ్యాపసవ్య నిర్ణయాలు రాష్ట్రసంఘంవారి వేనని తమకింక ఏమీ నిమిత్తంలేదని అసఫాలీగారు అన్నారు.

రాజగోపాలాచారివర్గంవారు మొత్తం విచారణ వ్యవహారంలో తమకు ప్రతికూలంగా బుడెకుసాక్ష్యం పెరగటంవూసి, తాత్కాలికంగా తమకేసు నెగ్గినట్లు కొంత ఆనందించినా కోరి కొరివితో తలగోక్కున్నట్లుగా భావిస్తున్నారు. అసలు గాంధీగారువచ్చి చెబితేగాని తమిళకాంగ్రెసువారు విసేఎత్తులో తేరనీ తమకు ఆశలేదనీ అనుకుంటున్నారు. అయితే నాడార్ పక్షంవారు మాత్రం యెంత మహాత్ములైనా పాపులను ఉద్ధరించటం, పుణ్యాత్ములను తొక్కివెయ్యటం అసంభవమని నమ్ముతున్నారు.

అసఫాలీగారు రేపు పొద్దున విమానంలో సికింద్రాబాదు వెడుతున్నారు. అక్కడనుంచి బొంబాయి చేరి తమ రిపోర్టును తయారుచేసి పైఅధికారులకు అందచేస్తారు.

ఇవాళమద్రాసు మహాజనసభలో ఆంధ్రవర్గర్లతో ముచ్చటించినపుడుగూడా రాష్ట్రంలో వ్యాపించిన విభేదాలను ఒక్కతీతిలో ఏ మానవమాత్రుడూగూడా తొలగించలేడనీ, తమకార్యం కష్టతరమే అయిందనీ, చెప్పారు. దీన్నంతా బట్టి ఆయన రాయబారం విఫలమైనట్టే భావించవచ్చు. ఆయన విమానం ఎక్కేలోపున ఏమహిమవల్లనైనా రాయబారం ఫలిస్తే తప్ప ఇప్పటికి విఫలమైందనే చెప్పవచ్చు.

తమిళరాష్ట్ర కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డును రాష్ట్రసంఘ సాధారణసభ్యుల్లోంచే ప్రభుత్వ నల్ రిప్రజంటేషను పద్ధతిని ఎన్నుకొనలసిందిగా అసఫాలీగారు పార్లమెంటరీ కార్యక్రమవిషయంలో పరిష్కారమార్గం సూచించగా కాంగ్రెసు సంఘంవారు సదరు సంఘం తేల్చుకోవలసిన విషయంగాని ఎవరూ విధించేది కాదనిన్నీ, ఇది ఏరాష్ట్రంలోనూ అమలు జరుగని సూచన అనీ ప్రతిఘటిస్తున్నట్లు గూడా తెలుస్తోంది.

అసఫాలీ 5వ రోజువిచారణ

23 వ తేదీ ఉదయం అసఫాలీగారు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ ప్రకాశం పంతులుగారితో చాలాసేపు మాట్లాడారు. విద్యార్థి కాంగ్రెసువారిని చూసి, రాజాజీ తగాదా విషయమై వారు ప్రతికూలంగా చెప్పిన మాటలను విన్నారు. రాజాజీ నాయకత్వం కావాలని పి. ఆర్. కె. శర్మగారి రాయబారం స్వీకరించారు. నాకిముత్తుపిళ్లై, అబ్దుల్ సత్తార్‌గారి రాష్ట్రసంఘస్థానాలవిషయమైఅన్యాయం జరిగిందనే ఫిర్యాదును దాఖలు చేసుకున్నాడు.

అనంతరం నాడార్, భక్తవత్సలంగారలు అరగంట అసఫాలీగారితో కన్నెమెరాలో సంప్రదించారు.

తర్వాత బ్రా॥ రంగా నడ్లపట్ల రంగరాజుగారలు అసఫాలీగారిని చూసి రాజగోపాలాచారి నాయకత్వం మాకు సరిపడదనీ, ఏరాష్ట్ర కాంగ్రెసు సంఘానికి ఆంధ్రావారు భక్తి తాత్పర్యాలు కలిగి ఉన్నారనీ, ఇప్పటికి ఇచ్చిన తీర్పే తప్పుగా ఉందనీ చెప్పారు. రాజగోపాలాచారి గారి నాయకత్వం మటుకు మాపైన రుద్దవద్దని చెప్పారు.

తిరిగి గాంధీ - కేసీ సమావేశం

దాదాపు ఒకగంట సంభాషణలు జరిగాయి

కలకత్తా, డిసెంబరు 22: గాంధీమహాత్ముడు నేటి సాయంత్రము ప్రభుత్వ భవనములో బెంగాల్ గవర్నర్ అయిన ఆర్. జి. కాసీతో కలుసుకొని ఒక గంటసేపు మాట్లాడివచ్చిరి. రాత్రి గాంధీజీ సోదేపూర్ ఆశ్రమమునకు తిరిగి వచ్చునప్పటికి సుమారు 10 గంటలైనది.

గాంధీమహాత్ముడు ఇదివరకే (కలకత్తా వచ్చిన వెంటనే) బెంగాల్‌గవర్నర్‌తో నాలుగుసూర్లు సమావేశములు జరిపియున్నాడు. ఈ సమావేశాల అనంతరం, రాష్ట్రపతి మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ వల్లభాయ్ పటేల్, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూలు గవర్నరును కలుసుకొనడమైనది. ఆ తరువాత డిసెంబరు 10 వ తారీఖున గాంధీజీనైస్రాయి సమావేశం జరిగింది.

నిర్భయమే స్వరాజ్యము

గాంధీజీ బోధ

కలకత్తా, డిసెంబర్ 22: సోదేపూర్‌లో నేడు ప్రార్థనా సమయంలో గాంధీ మహాత్ము డిలా ఉపన్యసించాడు: ఇతరుల దయా దాక్షిణ్య భిక్షానికై మనము యాచించ గోరుటలేదు. మనకు దైవకృప ఒకటే లభించినచో చాలును.

నిర్భయులై యుండవలసినదని గీత మనకు బోధించుచున్నది. మీరు దానిని సాధించగలిగినచో, మిమ్ముల నెవ్వరూ అణచివేయ జాలరు. నేను ముసలివాణ్ణి; అందుచేత నన్నవజ్ఞైనా తోసి పారేయగలరు. పడదన్నగలరు; అయినా, నన్ను వారు తలవాల్చుమని అడిగితే నేను తలవాల్చ నంటాననుకోండి. అప్పుడు వారు చేయగలిగిందేమిటి? మహా అయితే, నన్ను చంపుతారు. ఈ నిర్భయత్వమే స్వరాజ్యము. ప్రతివాడూ భయపడక ఇట్లాగే ప్రవర్తించినట్లయితే, స్వరాజ్యము రానేవచ్చింది. అయితే ప్రభుత్వము నేడే తరలిపోతుందని కాదు; ఎట్టి ప్రచండశక్తి కూడా మనము లొంగదీయజాలదని దీని అర్థము. స్వాతంత్ర్యమనే మాటను మనము చిలుకలాగా కొసరి కొసరి పలికినంత మాత్రాన మనకు స్వాతంత్ర్యము లభించదు. మనంచేసే చేతలుకూడా మనమాడే మాటల కనురూపంగా ఉండాలి.

నేను కలకత్తాలో ఉన్నంతకాలమూ మీరు నన్ను వదలిపోకండి; నేనుకూడా మిమ్మల్ని అంటిపెట్టుకొనే ఉంటాను." తనతోబాటు ప్రార్థనాగీతాలు అందరూ కూడ గొంతులు కలిపి పాడవలసిందని మహాత్ముడుకోరాడు.

ప్రార్థనా ప్రభావము

మహాత్ముని వివరణ

శాంతినికేతనము, డిసెంబరు 20: 'మరే శక్తివల్లను సాధ్యముకానిపని త్రికరణశుద్ధిగా ప్రార్థనచేయుటవల్ల సాధ్యమగునను విషయము అందరు అంగీకరించుచునే యున్నారు. నా అనుభవమునుబట్టి ఈవిషయమును ధృవపడుచున్నది. కాని యేయో ప్రార్థనను చిలుకపలుకువలె ఉచ్చరించుటవల్ల ప్రయోజనమేమియు లేదు' అని నేడు గాంధిమహాత్ముడు 'యునైటెడ్ ప్రెస్' విలేఖరితో చెప్పెను. భారత రాజకీయములపై ప్రార్థనకుగల ప్రభావమేమని విలేఖరి ప్రశ్నించెను. 'ఒక వ్యక్తియొక్క జీవితమును సంపూర్ణముగా మార్చివేయునట్టిదే నిజమైనప్రార్థనఅని, మహాత్ముడనెను.

'125 సంవత్సరములు జీవించెదను,' అని మీరు చెప్పియుంటిరిగదా! ఈ మాటల అర్థమేమిటి? అని విలేఖరి ప్రశ్నింపగా మహాత్ముడిట్లనెను: 125 సంవత్సరములు జీవించెదనని నేను యెన్నడు చెప్పియుండలేదు. ఆవిధముగా నేను చెప్పేయెడల భగవంతునితో సమానుండనని చెప్పినవాడ ననుదును. భగవంతునితో నేనెట్లు సమానుడ ననుదును? ఒకసారి ఊపిరి పీల్చుకొన్న మీదట మరియొకసారి పీల్చుకొనుటకు నేను బ్రదికి యుందునో లేనో చెప్పజాలను. ప్రజాసేవ చేయుచు 125 సంవత్సరములు జీవింపగోరెదనని నేను చెప్పియుంటిని. అందరు యిట్టికోర్కెయే కలిగియుండవలెనని గూడ నేను చెప్పితిని. అసంఖ్యాకముగా నున్న భగవద్భక్తులలో నేను వినమ్రుడనను ఒక భక్తుడను. అంతియే."

విదేశాంగమంత్రుల సమావేశం క్రిస్మస్‌లోగా సమాప్తంకాదు

సంప్రతింపులు సజావుగా సాగుతున్నాయి

మాస్కో, డిసెంబరు 22: ప్రస్తుత పరిస్థితులను బట్టి విదేశాంగమంత్రుల సమావేశాలు క్రిస్మస్ తర్వాత కూడా జరుగుతాయని యూఢీగా తెలుస్తున్నది.

అమెరికా రాజ్యాంగ కార్యదర్శి బిర్నెస్ మాత్రం మంగళవారంనాటికి తాను వాషింగటను చేరేటందుకు వీలుగా సమావేశాలు సమాప్తం కావాలన్న అభిప్రాయం వెలిబుచ్చాడు. తాను మళ్లీ జనవరిలో లండన్లో జరుగనున్న మిత్రరాజ్యాల వ్యవస్థా సమావేశానికి హాజరుకావలసి ఉన్నదని అతడన్నాడు. అయితే ఇంతవరకూ జరిగిన సమావేశాల ఫలితంగా సమావేశాలు ఇంకొంతకాలం జరగవలసిన ఆవశ్యకత కనపడింది, బిర్నెస్ ఇందుకు అంగీకరించాడు.

ఇవ్వాళిటి సమావేశం క్రెమ్లిన్‌లోని మాలటావ్ కార్యాలయంలో జరిగింది. సంప్రతింపులు సజావుగా జరుగుతున్నాయని పరిశీలకులంటున్నారు ప్రపంచభవిష్యత్తు విషయమై మాస్కో రాజకీయ వర్గాలలో ఇప్పుడు కనపడుతున్నట్టి ఆశాభావం ఇదివరకెన్నడూ కనిపించలేదు. సమావేశచర్చలను గురించి మాత్రం ఇంకా అంతా రహస్యంగానే ఉంది.

విదేశాంగ మంత్రులు చిక్కు విషయాలలో తొందర తొందరగా ఒడంబడికలు చేసుకోదలచడంలేదు. అంతర్జాతీయ సమస్యలను మిత్రరాజ్యాలవ్యవస్థద్వారా విశాల దృష్టితో చర్చించుటకు వీలుగా పరస్పరావగాహన చేసుకోవడమే ప్రధానంగా ఎంచుకున్నారు.

అటుశక్తి కంట్రోలు సమస్య అన్ని సమస్యలనూ మించినది. అయితే ఆసమస్య ఇంతవరకూ చర్చకువచ్చిందో లేదో ఎవరూ చెప్పడంలేదు.

ఇవ్వాళిటి సంప్రతింపులలో- బ్రిటిషు విదేశాంగ సహాయకార్యదర్శి సర్ అలెగ్జాండర్ కడోగన్, మాస్కోలో బ్రిటిష్ రాయబారి సర్ ఆర్చిబాల్డ్ క్లార్క్ కెర్ సోవియట్ విదేశాంగ ఉపమంత్రి ఆండ్రి విషిన్‌స్కీ, మాస్కోలో అమెరికారాయబారి ఆవెరాల్ హారిమాన్, అమెరికా రాజ్యాంగశాఖా కార్యాలయానికి చెందిన సోవియట్ నిపుణుడు చార్లెస్‌బోహ్లెన్ కూడా పాల్గొన్నారు.

జపాన్ ఆక్రమణ

రష్యా పాల్గొనదు

లండన్, డిసెంబరు 22: రష్యన్ సేనలు జపాన్ ఆక్రమణ కార్యక్రమంలో పాల్గొనవని యూఢీగా తెలుస్తూ ఉన్నది. ఇందుకు కారణం 'హూవైక్రాడా' దీవిని ఆక్రమించుకో నివ్వవలసిందను రష్యాకోరికను మిత్రరాజ్యాలు తిరస్కరించడమేనని కూడా తెలుస్తూ ఉంది.

లండన్, డిశంబరు 22: రష్యన్ ప్రాబల్యం మంచూరియా వరకు విస్తరింపవచ్చునని అమెరికన్ రాజ్యాంగ తంత్రజ్ఞులు భావిస్తున్నారు.

అంతర్జాతీయ న్యాయస్మృతి చెల్లదు

ఎడ్వకేట్ జనరల్ వాదసమాప్తి

లాల్‌ఖిల్లా ఢిల్లీ, డిసెంబరు 22:— ఆజాద్ హింద్ ఫౌజు ప్రథమ కోర్టు మార్షల్ విచారణలో ప్రాసిక్యూషన్ తరఫున డిఫెన్స్ వాదానికి జవాబుచెబుతూ ముద్దాయిలు ముగ్గురిపైనా మోపబడినట్టి నేరాలు సందేహాస్పదం కాకుండా రుజుకాబడినవని ఎడ్వకేట్ జనరల్ యన్. పి. ఎంజనీరుగారు చెప్పారు:— "ముద్దాయిలు చేసినట్టిపని సలామీ బుద్ధితో చేసిందికాదనీ, నిజంగా వారు దేశభక్తిగా భావించినవారై అది వివేకంగా కానీండి సరి తెలియక కానీండి భారత దేశ సేవచేస్తున్నామనే తాత్పరంతో ముద్దాయిలుప్రవర్తించారనటానికిసాక్ష్యం మస్తుగాఉన్నది. అయితే యిందువలన న్యాయస్మృతి దృష్ట్యా ముద్దాయిలకు రక్షణ కలుగకపోయినప్పటికీ కోర్టువారు నేరవిషయమై ముద్దాయిలకు ప్రతికూలంగా చెప్పేయెడల శిక్షవిషయములో యీ పైనతెలిపిన సంగతిని ఆలోచించటం న్యాయమౌతుంది.

"కోర్టువారికి సంబంధించినంతవరకు శిక్షవిషయములో వారు కట్టుబడియున్నారు. కోర్టువారు ముద్దాయిలకు ప్రతికూలంగా తీర్పుచెప్పేయెడల కనీసం యావజ్జీవశిక్షనుకు వారు విధించవలసి యుంటుంది. అలాకాక తమకువచ్చిన సాక్ష్యాన్నిబట్టి యిది శిక్షతగ్గించవలసిన కేసని కోర్టువారు తలచేయెడల శిక్షను ఖాయపరచే అధికారియొక్క ఆలోచన నిమిత్తము తాము చెప్పే తీర్పుకున్నూ విధించే శిక్షకున్నూ అలాగని మరొకటి కోర్టువారు చేర్చవచ్చునని ఎంజనీరుగారు విన్నవించారు.

జడ్జి ఎడ్వకేట్ కోరికపై కోర్టువారు కేసును డిసెంబరు 29 వరకు వాయిదా వేశారు. ఆనాడు జడ్జి ఎడ్వకేట్ కేసు సారం యావత్తూ సాకల్యంగా కోర్టువారికి విన్నవిస్తాడు.

ప్రాసిక్యూషన్ ఉత్తరవాదం

ప్రివీ కౌన్సిల్ తీర్పునుంచి అంతర్జాతీయ న్యాయశాస్త్ర విషయం ఇదివి ఎంజనీరుగారిలా చెప్పారు. క్రీరివాదులు తొలిభాగము నిన్న ప్రచురితమైంది.

(2 వ పేజీ చూడుడు)

బ్రిటన్ - సయాం ఒడంబడిక

వాషింగ్టన్, డిసెంబర్ 22: బ్రిటన్ సయాం దేశాలు చేసుకునే ఒడంబడికమీద సంతకాలు పెట్టడం కొంతకాలం ఆపుచేయవలసిందన్న కోర్కెను అమెరికా ప్రభుత్వం ఉపసంహరించుకుంది.

బ్రిటన్-సయాం ఒడంబడికలోని మరతుల విషయంలో బ్రిటన్ అమెరికాలు ప్రారంభించిన సంప్రతింపులు పూర్తిఅయినాయి.

చెరకు గానుగలు

మావద్ద తయారైన చెరకు గానుగలు (కంప్లీటు)న్ను, చెరకు గానుగల అడ్డలు (రఫ్పు)న్ను-3' బందరు పేటరన్ పెళ్లరు రాళ్లున్ను, చనుదురాట్నములు, పప్పరాట్నములు అమ్మకమునకు సిద్ధముగా యున్నవి. ఫైరుబార్సు, వాటరు జాకట్లు, యింజనుసామానులు, మిల్లుసామానులు, వెంటవెంటనే తయారుచేయబడును.

నేషనల్ ఇంజనీరింగ్ వర్క్సు,
చోడె అప్పారావు, కాకినాడ.

శుభవార్త

ఎం. కే. ఎన్. కలరామాత్రలతో, తమిళనాడునందు వందలకొలది కలరా కేసులు నయముచేయబడినవి కాబట్టి అమోఘమైన యీ మాత్రలను వాడి ఆంధ్రదేశమందలి కలరావ్యాధిని రూపుమాపుడు. ఒకమాత్ర ఖరీదు రు 1/- మణిఆర్డరు లేదా వి.పి. చార్జీలు వేరు. సరసమైన కమీషన్ మీద యేజంట్లు కావలెను. అందరి సహకారము వాంఛింపబడినది. విశదములకు: ఎం. కే. నాడార్, ఆర్. ఎం. పి. C/O పార్కు లాడ్జి, సెంట్రల్ స్టేషన్ ప్రక్కన, పి. టి. మద్రాసు, ఫోన్ 4134.

వేలం నోటీసు

ఈ క్రింద వుదహరించిన లూయిసు డ్రయిఫస్సు కంపెని లిమిటెడ్ వారి తాలూకు గాలివానలో తడసిన పేరుశనగ బస్తాలు, శనివారము 29-12-45 తేదిన సాయంత్రము 2 గంటలకు కృష్ణా డిస్ట్రిక్టు బందరుతాలూకా బందరు కోటలో వారి గోదాముల వద్ద బహిరంగముగా వేలము వేయబడును.

షరతులు:-

వేలము పాడదలంచినవారు ముందుగా రు 500/-లు ధరావతు చెల్లించవలయును. హెచ్చుపాటదారుని పేర పాట కొట్టివేయబడును. పాట మొత్తములో సగమువంతు వెంటనే చెల్లించి, మిగిలిన మొత్తము మూడు రోజులలోగా చెల్లించి సరకు తీసికొనవలయును. అలా చేయనియెడల సరకు పాటదారుని భాగ్యతమీద మరల వేలము వేయించి నష్టము ధరావతు మొత్తమునుండియే గాక పాటదారునివద్దనుండి కూడా రాబట్టుకొనబడును. పాట రద్దుచేయుటకు, వాయిదా వేయుటకు లాయిడ్సు ఏజంట్సుకు హక్కు గలదు.

వేలం సరకు:-

సుమారు 4,800 తడిసిన పేరుశనగ బస్తాలు, తడసిన సంచులు.

బందరు. 19-12-45 } మెయిడన్ కంపెనీ లాయిడ్సు ఏజంట్సు.

కవులకవిత్వగానములు

ఉదాత్తరగ్రహించి విమర్శ కలంపాటుపడుడు. నా కవిత్వముగానము చేయుంతు నాహ్వానింపుడు.
(పంగనామము రాదవంద్రరావు, బ్రాడీపేట, గుంటూరు.)

ఉబ్బసం మందు

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన "అక్షయఔషధి" ఉబ్బసం మందు వుబ్బసమును పూర్తిగా పోగొట్టును. ఆరంభదశను ఒక పోతాదు, గడువ్యాధికి 2,3 పోతాదులు వాడవలెను. 17-1-46 పార్శ్వమినాథ తీసుకోవలెను. జాబులు ఇంగ్లీషులో వ్రాయుడు.
SEBAK SREE JANAKI SEWASHRAM,
P.O. Chitrakot, U.P.

డాక్టరైట్ వత్తులు

అన్నిరకముల వ్యాధులకు లాంతరులకు గలవు. మంచి కాంతికి, చాలకాలం మన్నుటకు పేరుగాంచినవి.
Radhakanto Doss & Sons Ltd,
211, Old China Bazar St, Calcutta.

జగత్ప్రసిద్ధిగాంచిన సెక్సుస్పెషలిస్టు

మీరు నీరసముగాను, బలహీనముగాను వున్నట్లయితే పేరొందిన సర్వస్పెషలిస్టు

డా॥ నారూ తో సంప్రదించుడు. వారు మిమ్ము బాగా పరీక్షచేసి మీబలహీనతకు తగిన చికిత్సను నిర్ణయించెదరు. వారు మీవ్యాధికి కారణములు తెలిపి, మీకు తృప్తికలుగునట్లుగా చికిత్స చేసెదరు. ముఖ్యముగా అకాలవృద్ధాప్యమునకు చికిత్స చేయుదురు. చికిత్సానంతరం మీకు యౌవనోత్సాహము కలుగును, డాక్టరు నారూ, సెక్సాలజిస్టు, "వార్సు హాస్పిటల్" 24 బ్రాడ్వే, మద్రాసు, మరియు 283, అవెన్యూ రోడ్డు, (సిటి మార్కెట్ పైడ్) బెంగుళూరు సిటీ.
సంప్రదించు వేళలు: ఉ॥ 8 మొదలు 12 వరకు॥ వరకు సా॥ 3 మొదలు 7 వరకు॥ లవరకు. ఆదివారాలు కేవలం రోజులు మాత్రమే ప్రతిరోజు అస్వస్థులు తెలపవలయుంచబడును. పోస్టుద్వారా సంప్రదించుటకు రుసుము రు 2/-లు. డబ్బు మణియార్డరుద్వారా గాని పోస్టల్ ఆర్డరు ద్వారా గాని పంపవలెను. సామాన్యులు రుసుము లేని జాబులు పరిగణింపబడవు.

శ్రీ రాజగోపాలాచారి ఎన్నిక క్రమమే

"సరియైనవిచారణసంఘు తీర్పువచ్చేవరకు"

అసఫాలీగారి తీర్పు

చెన్నపురి, డిసెంబరు 23: కాంగ్రెసు కాన్‌స్టిట్యూషను నిబంధనలు 8, 11 క్రింద సరియైన ఎన్నిక విచారణసంఘం నిర్మింపబడి, దాని తీర్పు వచ్చేవరకు తిరుచుంగోడునుంచి రాష్ట్రసంఘానికి సభ్యుడుగా రాజగోపాలాచారిగారి ఎన్నిక క్రమమేనని నిన్నసాయంత్రం కన్నెమెరాలో ఉభయపార్టీల విచారణ అనంతరం అసఫాలీగారు తీర్పుఇచ్చారు.

అసలు ఎన్నికే జరగలేదని తమిళకాంగ్రెసు సంఘాధ్యక్షుడు కామరాజు గారు వాదించారు. ఎన్నిక సక్రమంగా జరిగిందని రాజగోపాలాచారి తరపు వాదం. వాటిపై అసఫాలీగారు తీర్పు పైవిధంగా ఇచ్చారు. తిరుప్పరకుండ్రంలో ఉ॥ ఆర్కాటునుంచి జరిగిన లెడుస్థానాలకు అధికారకాంగ్రెసువారు చేసిన కోఆప్షన్ చెల్లదని గూడా తీర్పుచెప్పారు. దీన్నిబట్టి తిరుప్పరకుండ్రంలో జరిగిన ఓట్ల లెక్క మారుతుందని గూడా చెప్పారు.

అసఫాలీ వివరణము

మదరాసు, డిసెంబరు 22: తిరుచెంగోడు ఎన్నిక విషయమై తాను గావించియుండిన నిర్ణయమును గూర్చి వివరించి చెప్పవలసినదని కోరగా అసఫాలీగారి రిట్లు చెప్పిరి: 1940 సం॥ము లగాయతు తమిళనాడులో వివాదాస్పదమైన తిరుచెంగోడు నైఎక్షను తప్ప మరే ఎన్నికలు జరిగియుండలేదు. ప్రస్తుత తమిళనాడు కాంగ్రెసు సంఘము 1940 సం॥ములో ఎన్నుకొనబడెను. ఆ సంవత్సరము సెప్టెంబరులో వ్యష్టి సత్యాగ్రహమునకు గడ్డంగవలెనను నిర్ణయము గావింపబడెను. రాష్ట్రీయ కాంగ్రెసు సంఘమును దానికి లోబడిన యితర సంఘములను సత్యాగ్రహకమిటీలుగా మార్చవలసినదని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి ప్రకటనలేఖ నంపెను. ఈ లేఖ ననుసరించి సత్యాగ్రహ ప్రతిజ్ఞ గైకొన్నవారిలో కూడిన కమిటీలను మాత్రమే వుంచిరి. 70, 80 మంది రాష్ట్రీయ సంఘ సభ్యులు యిట్టి ప్రతిజ్ఞ గైకొనిరి. తక్కినవారిని రాజీనామా నివ్వవలసినదని కోరిరి. ఇట్టి పద్ధతినే రాష్ట్రీయ సంఘమునకు లోబడిన సంఘముల విషయమున గూడ అవలంబించిరి. కనుక అసలుసంఘములు పనిచేయుచుండెను. సత్యాగ్రహకమిటీలు వానిస్థానే పనిచేయుచుండెను.

1942 సం॥లో సత్యాగ్రహోద్యమము ఉపసంహరించుకొనువరకు ఈ విధముగానే జరిగెను. 1940 సం॥నుండి 1942 సం॥ జనవరి వరకు అపుడు పనిచేయుచుండిన కమిటీలపై రాష్ట్రీయసంఘ అధ్యక్షుడు లేక తాత్కాలికాధ్యక్షుడు వివిధ చర్యలు గైకొనిరి. అనగా వారు సత్యాగ్రహ కమిటీలపై చర్య గైకొనుచుండిరన్నమాట.

సేలంజిల్లాలో సత్యాగ్రహ కమిటీలుగా పనిచేయుచుండిన సంఘములస్థానే యితర సంఘములనేర్పరుచుచు తాత్కాలికాధ్యక్షుడు కొన్ని ఉత్తరువులు జారీచేసెను. ఈ ఉత్తరువులు 1940 సం॥పు అసలు సంఘమునకు వర్తింపనట్లు స్పష్టము. విశదములైన తరువాత అధ్యక్షుడు సేలములో మొదటయుండిన కమిటీని, దానిస్థానే యేర్పరుపబడిన కమిటీ లనుగూడ రద్దుచేయు ఉత్తరువు గావించిరి. తమిళనాడు కాంగ్రెస్ వర్కింగు కమిటీసభ్యులు నలుగురు గావించిన నిర్ణయమును పురస్కరించుకొని ఆయన యిట్లు చేసెను. దీనినిగృహపరచు తీర్మానమును వర్కింగ్ కమిటీవారు చేసియుండలేదు. టి. ఎన్. సి. సి. నియమనిబంధనావళి ప్రకారం మాత్రమే రాష్ట్రీయసంఘమువారు తమకు లోబడియున్న సంఘములపై చర్యగైకొనవీలగును. మరియొకటి, 'మీ సంఘము నెంయుకు రద్దుచేయుచూచుట' అని యడుగ నోటీసేయు పంపలేదు. వారిని సంజాయిషీ అడుగలేదు. వారు చెప్పుకొనదానిని వినలేదు. కనుక తిరుచెంగోడు ఎన్నిక జరిగినప్పుడు అసలు జిల్లాసంఘము వుండెను. దానికి లోబడిన సంఘములు గూడ వుండెను. తిరుచెంగోడు ఎన్నిక సక్రమముగానే జరిగెను. సక్రమముగా జరుగలేదని యెవ్వరూ చెప్పలేదు. ఈ పరిస్థితులలో తిరుచెంగోడు ఎన్నిక క్రమముకాదని ఛెప్పినయెడల, కాంగ్రెస్ నియమ నిబంధనావళియందలి 8 వ నిబంధన ననుసరించి రాష్ట్రీయ కాంగ్రెసువారేర్పరుచు ఎలక్షను ట్రిబ్యూనల్ నిర్ణయమునకు తగాదాను పంపవలసియున్నది. ఈ సందర్భములో అది జిల్లా ట్రిబ్యూనల్‌గా వుండును. 8 వ నిబంధన విధివాక్యమనుటచే ఎలక్షను ట్రిబ్యూనల్ తప్ప మరే సంస్థయు ఎన్నికను రద్దుచేయజాలదు.

కనుక సక్రమముగా యేర్పరుపబడిన ఎలక్షను ట్రిబ్యూనల్ ఎన్నికను రద్దుచేయువరకు ఎన్నిక క్రమమైనదేయని, శ్రీ రాజగోపాలాచారిగారు పి. సి. సి. సభ్యుడుగా తలపబడవలెనని నేను నిర్ణయించితిని. ఎన్నిక క్రమమైనదా, కాదా యను విషయమును నిర్ణయించుట నాపని కాదు. అడిషనల్ ఎక్షన్ ట్రిబ్యూనల్ పని.'

గత రాష్ట్రీయకాంగ్రెసు కమిటీనుండి మినహాయింపబడిన యిద్దరు సభ్యుల సభ్యత్వమును మీరు పునరుద్ధరించితిరిగదా! వారిని పి. సి. సి. అధికారులు బుద్ధిపూర్వకం మినహాయించిరా అని యడుగగా బుద్ధిపూర్వకముగా-వారిని మినహాయించినట్లు తాను తలపవని, యేదో తికమకవల్ల అట్లు జరిగెనని. ఇట్టి తికమక జరిగినట్లు పి. సి. సి. అధ్యక్షుడు స్పష్టముగా అంగీకరించెనని అసఫాలీగా రనిరి. ఇంకా రెండు ఫిర్యాదులు వచ్చినవి. వానిని రేపు విచారించెదను అని ఆయన చెప్పెను. ఆచారిగారి స్థానమునకు ఇంకాయిద్దరి స్థానములలోను కొఆప్టుచేసినవారినోట్లనురద్దుచేయుటవసరమవుట స్పష్టమని అసఫాలీగారనిరి.

ఎలెక్షన్ ట్రిబ్యూనల్ నిర్మాణము

మద్రాసు, డిసెంబరు 22: "శ్రీ సి. రాజగోపాలాచారిగారి ఎన్నిక సక్రమమైనదికాదని ఎలెక్షను ట్రిబ్యూనల్ నిర్ణయించువరకు ఆయన రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘసభ్యుడుగా నుండునని అసఫాలీ గారు నిర్ణయించినగురువల, ఇట్టి ఎలెక్షను ట్రిబ్యూనల్‌ను యేర్పరుచుటకు గాను నేను వెంటనే రాష్ట్రీయ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీసభను సమావేశపరుచుచున్నాను" అని తమిళనాడు కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షులు శ్రీ కామరాజనాడార్ గారు ప్రకటించుచున్నారు.

అసఫాలీగారు డస్సిపోయినారు

తాను డస్సిపోయెనని, తాను ప్రతిరోజు నిర్వర్తింపవలసిన భారమైన కార్యక్రమమునకు తోడు చాలమంది తన్ను చూడవచ్చుచుండుటవల్లను, సంతకములకై వచ్చుచుండుటవల్లను తనకు శ్రమ విపరీతముగా నుండెనని నేటిరాత్రి అసఫాలీ గారు అసోసియేటెడ్ ప్రెస్ ప్రతినిధితో చెప్పిరి.

దొంగటెలిఫోను పిలుపు

అసఫాలీగారు మాట్లాడుచుండగా కుమారరాజా ముత్తయ్యచెట్టి గారిపేర చెన్నపురి టెలిఫోనులో మాట్లాడుచు శ్రీ సి. రాజగోపాలాచారిగారి నాయకత్వమునకు ఉద్వాసన చెప్పవలెనని అసఫాలీ గారిని కోరిరి. ముత్తయ్యచెట్టియారే ఈ మాటలు చెప్పుచున్నాడా యను సందియము కలిగి అసఫాలీగారు ముత్తయ్యచెట్టియారుగారి యింటికి ఫోను చేసిరి. అచ్చటినుంచి జబాబురాలేదు. అనిగాక గురరాత్రి ముత్తయ్యచెట్టియారు మద్రాసునుండి చెట్టినాడు వెళ్లెననిగూడ విచారణవల్ల తెలియవచ్చెను. అ. ప్రె.

ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల మహాసభ

పై మహాసభ సన్మానసంఘపు కార్యదర్శి ఇట్లు వ్రాయుచున్నారు:—

డిసెంబరు 30, 31 వ తేదీలలో మచిలీపట్టణములోని మద్రాసు మహాజనసభ హాలులో జరుగనున్న పైమహాసభ ప్రారంభోత్సవము సులుపు లాహారులోని జెయిలీ హౌంలోఉన్న పత్రికా సంపాదకులు శ్రీచాళపతి వెంకటరామంతరావుగారు అంగీకరించినారు. మహాసభ సందర్భమున ఏర్పాటు చేయబడుచున్న తెలుగుపత్రికల ప్రదర్శనపు ప్రారంభోత్సవమును, త్రివేణీపత్రికా సంపాదకులు శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావుగారు జరిపెదరు. ఆంధ్రభేరి ఆఫీసు కామర్సువారు 31 వ తేదీ సాయంకాలము మహాసభకువచ్చి ప్రతినిధులకు నగరములోని పత్రికా రచయితలకు అల్పాహారవిందు నేర్పాటు చేయుచున్నారు. ఆంధ్రజిల్లాల యందలి పత్రికా రచయితలు మహాసభకు అధిక సంఖ్యాకులగ ప్రతినిధులుగ రావలయుననియు, తెలుగు పత్రికల సంపాదకులు లేదు పత్రికల ప్రతులను ఈక్రింది చిరునామాకు పంపి ప్రదర్శనము జయప్రదముగ జరుగుటకు తోడ్పడవలయుననియు ప్రార్థించుచున్నాము:-కార్యదర్శి సన్మాన సంఘము c/o చెన్నపురి ఆంధ్రమహాసభ వి. పి. హోల్ పార్కుటౌను, మద్రాసు.

ఆం॥ రా॥ పత్రికా సంపాదకుల కార్యవర్గ సమావేశం

"మదరాసు: క్లోరిమా పబ్లిక్ హాలులో 1946, జనవరి 1-వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఆంధ్రరాష్ట్ర పత్రికా సంపాదకుల సంఘ కార్యవర్గ సమావేశం జరుగుచుంది."

మదరాసు ఆంధ్రకార్మికుల సభ

మదరాసు ఆంధ్రకార్మికుల ప్రథమ మహాసభ ఓపేరి మైదానంలో యీనెల 24, 25, 26 తేదీలందు సాయంకాలం జరుపుటకు కర్రా వీరరాఘవులు మున్నగువారు యేర్పాటులు చేసిరి. పిఠాపురం మహారాజావారు అధ్యక్షత వహింతురు. శ్రీ బులుసుసాంబమూర్తిగారు ప్రారంభోత్సవం జరిపెదరు. తి. ప్రకాశం, భాగవతుల లక్ష్మీనారాయణ మున్నగువారు సభలో పాల్గొందురు.

రాజమండ్రిలో జరిగిన రాష్ట్రకాంగ్రెస్ సభావృత్తాంతం

సవరణల సరళి : ప్రకాశంగారి ప్రసంగ వివరాలు

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, డిసెంబరు 20: ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసుసంఘం రెండవరోజు సమావేశము ప్రారంభమయినంతనే అధ్యక్షులు ప్రకాశం పంతులుగారు యీ దినపు తీర్మానము ప్రవేశపెట్టబడునని, బెజవాడలో తమకల్లు కొన్నిపొరపాటులు చేయబడ్డవనీ, సరిగ సంగతి సందర్భములు తాము బోధపఱచలేదనీ మిత్రులు కొంతసుంది అన్నారు కాబట్టి, వివరముగ తీర్మానము ప్రవేశపెట్టబడిన తర్వాత ఉపన్యసించెదమనిరి. పశ్చిమగోదావరిజిల్లా బడేటి వెంకటస్వామిగారి నిర్యాణానికి విషాదము తెలియజేస్తూ తీర్మానము గావింపబడెను. వారిస్థానే ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు సంఘమునకు షేకు అలిసాహెబుగారిని కొ ఆప్టుచేసుకొనిరి.

"లోగడ ఎన్నుకొనబడిన పార్లమెంటరీ బోర్డు మెంబర్లకు అదనముగా ఆయా జిల్లాలలో బోర్డువారు సంచారముచేసి అభ్యర్థుల విషయమై స్థానిక విచారణ జరుపునుము, ఆయా జిల్లా కాంగ్రెసుసంఘములు ఎన్నుకొన్న ఒక ప్రతినిధి వోటింగు మున్నను పూర్ణహక్కులతో ఆ జిల్లాకు సంబంధించినంతవరకు బోర్డు మెంబరుగా కో ఆప్టుచేసుకొనునట్లు తీర్మానించడమైనది."

ఈ ముఖ్యమైన తీర్మానమును నేటిమధ్యాహ్నం శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులు గారి అధ్యక్షతక్రింద సమావేశమైన ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసుసంఘసభలో ప్రధాన కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు ప్రతిపాదించారు. వర్కింగు కమిటీలో ఏకగ్రీవముగా ప్యాసు అయిన తీర్మానమనియు, జనరలు బాడీవారు కూడ ఏకగ్రీవముగ ప్యాసు చేయవలసినదనియు కోరిరి. శ్రీ కల్లూరి సుబ్బారావుగారు తీర్మానాన్ని బలపఱచుచు, బెజవాడలో ఎన్నుకొనబడిన పార్లమెంటరీ బోర్డు ఉండవలెనా లేదా అనేది ఒక విషయమనియు, ఆయా జిల్లాలలో కాంగ్రెసువాదులను సంప్రదించకుండానే రాబోవు మద్రాసు శాసనసభ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయంచేస్తారా అనేది రెండవ విషయమనియు, ఒక పర్యాయము ప్యాసు అయిన తీర్మానమును మాడు మాసములలో ఎత్తివేయవచ్చునా అనేది మూడవ విషయమనియు, యివన్నియు సర్తించి వర్కింగు కమిటీవారు పై తీర్మాన నిర్ణయము చేసిరనియు, దీనిని అందరు ఆమోదించవలసినదనియు చెప్పిరి. అట్లు జరిగిన సందర్భమున సమంజసంగా, సక్రమంగా కార్యక్రమము నెరవేరునని సుబ్బారావుగారు తీర్మానాన్ని బలపఱచారు.

పిమ్మట తీర్మానానికి సవరణలకు, ఆలోచనకు అర్ధగంటకాలము యివ్వబడెను.

తర్వాత సవరణలువచ్చెను. ముఖ్యముగా నాలుగు సవరణలు చర్చకువచ్చెను. ఒకటి ఎస్. జి. రంగారావిది. "ఏయే జిల్లాలనుండి ప్రతినిధులు సదరు బోర్డులో లేరో అవగా (ఉత్తర విశాఖ, దక్షిణ విశాఖ, పశ్చిమ గోదావరి, కర్నూలు, చిత్తూరు, బళ్లారి) జిల్లాకొకరి చొప్పున యీబోర్డునకు అదనపు సభ్యులుగా రాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షులు నిర్ణయించవలెనని యీసభవారు కోరుచున్నారు."

2 వ సవరణ బాలాంత్రపు సత్యనారాయణరావుగారిది. ప్రస్తుతి బోర్డును రద్దుపఱచి, శ్రీయుతులు ప్రకాశం, పట్టాభి, వెంకట్రావు, అనంతశయనం అయ్యంగార్ యన్. జి. రంగా, వట్టిపల్లి గంగరాజు, న్యాయపతి నారాయణమూర్తిగార్లతో కూడిన పార్లమెంటరీ బోర్డు నేర్పరచవలెనని.

3 వ సవరణ. బొమ్మశేషారెడ్డిగారిది. ప్రస్తుత బోర్డుకు జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులను కో ఆప్టు చేసుకోవలెనని.

4 వ సవరణ పెన్నలంటి రాఘవయ్యగారిది. డా॥ పట్టాభి, ప్రకాశం, ఎన్నేని సుబ్రహ్మణ్యంగార్లు ముగ్గురితో పార్లమెంటరీ బోర్డు నేర్పరచవలెనని.

పోటింగు సమయానికి 2, 3, 4 సవరణలు ఉపసంహరించుకోబడెను.

శ్రీరంగాగారు మాట్లాడుతూ యీ సభ యొక్క ప్రాధాన్యత గురించి చెప్పిరి. రాష్ట్రానికి ఎన్నికలు జరుగబోతున్నాయి. కాంగ్రెసు కొంచెము హెచ్చుతగ్గుగా చాలసీట్లు పోటీలేకుండ సంపాదించును. అవగా ప్రజలు జరిపే ఎన్నికలు మనమే జరుపుదున్నామన్నమాట. ప్రజల హక్కును, వారికి మనమీద గల విశ్వాసము చొప్పున రాష్ట్రకాంగ్రెసు సంఘానికి ధారపోసినట్లు తెలచాలి. మనము మనతరఫున ప్రజలతరఫున ఏకగ్రీవంగా ఎన్నికలు జరపబోతున్నామనే సంగతి తెలుసుకోవాలి. అన్నిజిల్లాలకు రాష్ట్రపార్లమెంటరీబోర్డులో ప్రాతినిధ్యముండి తీరాలి. ఒక్క ప్రకాశంగారే అభ్యర్థులనిర్ణయం చేయడానికి సరిపడుదురని నావిశ్వాసము. వారిత్యాగము, కార్యదీక్ష, యిటీవల తుపాను బాధితుల సహాయార్థముపడిన శ్రమ అత్యద్భుతము, ప్రశంసనీయము. అయినప్పటికి అన్నిజిల్లాలవారికి హక్కు, బాధ్యత, పెత్తనం, విశ్వాసం ఎందుకుంచకూడదు? కొంతమందితో కూడిన పార్లమెంటరీబోర్డు అన్ని జిల్లాలమీద నిర్ణయాలు చేయడం సమంజసంకాదు. అన్ని జిల్లాలప్రతినిధులు కలిసి మొత్తం నిర్ణయాలు చేసే అధికారం వుండాలి.

శ్రీనిస్సల వీరవెంకటసత్యనారాయణ, గంధవరపు హనుమారెడ్డిగార్లుకూడ రంగాగారి సవరణ బలపఱచిరి.

ప్రకాశంప్రసంగం

అధ్యక్షులు మాట్లాడుచు బెజవాడలో జరిగిన తీర్మానము పూర్వబడవలెనను అభిప్రాయము కాంగ్రెసు వర్కర్లలోను, ప్రజలలోను ప్రబలినట్లు గ్రహించితిమనిరి. అందరు సరియైన మార్గానికి వచ్చి పని చేయాలనే వుద్దేశంతో తీర్మానము జనరలు బాడీముందు పెట్టబడినదనిరి. తీర్మానము విరిగిపోతే వర్కింగుకమిటీ పై విశ్వాసరాహిత్యము చెల్లడించినట్లు కాదనిరి. "రాష్ట్రంలో పిరిపార్టీ అని, వారిపార్టీ అని గల్లంతు చేస్తున్నారు. ఆ వుభయులకు (పట్టాభి, ప్రకాశం) నిజంగా తగవు, పోట్లాట ఏమైన జరిగినదా అని అలోచించినవారు లేరు. ఏ సందర్భంలోను అఖిల భారత కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు వద్దకు మనము ఫిర్యాదుకు వెళ్లకూడదనే వుద్దేశంలో వాడిని నేను. సమయం వచ్చినప్పుడు, నా నాయకత్వం వద్దు. ఇంకొకరిని ఎన్నుకోండి అని చెబుతా. నేను మోసముచేసి బ్రతుకుతున్నానని నా మొగమెదుట ఒకరు చెప్పారు. ఇంతకంటె ఘోరమేమున్నది? నేను తప్పుకోమంటే తప్పుకుంటాను. మీ వోటు కోసంగాని, ప్రధానామాత్యపదవి కోసంగాని ఎదురు చూసేవాడిని కాను."

శ్రీ కల్లూరి సుబ్బారావుగారు, సవరణలకు జవాబుచెప్పిరి. రాష్ట్ర కాంగ్రెసు సంఘానికి వర్కింగు కమిటీ వారు సేవకులు. మీ బాగోగులు, సంఘనీతి నియమాలు ఆలోచించి ఒక తీర్మానము తీసుకొచ్చారు. కాంగ్రెసేవ చేసేవాళ్లు అనేకమంది ఉంటే యీ నవనాయకులేనా అని మీ రడుగవచ్చును. వీరు మీరు పంపిన వారే. బెజవాడలో చేసినదానికి యింకా కొంతమంది కావాలనే అభిప్రాయాన్ని సర్తించి వర్కింగుకమిటీ పై నిర్ణయానికి వచ్చింది. దానికి మీరు ముద్ర వేయాలి. జిల్లాలో కాంగ్రెసు సేవ చేసిన వారినే ఆయా జిల్లా కాంగ్రెసు సంఘము లెన్నుకొనవచ్చును. యావత్తు రాష్ట్రంపైనా రాజ్యాధికారము నడిపించడానికి ఒక్క వర్కింగు కమిటీయేచాలు. కాని చిన్న బోర్డు ఉండాలని మీరు నిశ్చయించారు. రణరంగంలో దూకడానికి అందరికి అవకాశం వస్తుందా? డాక్టరు పట్టాభి, ప్రకాశంగార్లు బోర్డులోనే ఉన్నారు. ఇంకా ఎక్కువమందికి అవకాశమిచ్చాము. పార్లమెంటరీబోర్డు తప్పు త్రోవలో పోతే మీగత 7 గురు సభ్యులను విశ్వాసరాహిత్యం ప్యాసుచేసి తీసివేసే అధికారం మీ చేతులలోనే వుంది. ఇప్పుడు వర్కింగు కమిటి ఏర్పరచిన సంఖ్యనంటే పార్లమెంటరీబోర్డు యింకా పెంచితే జాగ్రత్తగ పని జరగడానికి వీలుండదు. అదిగాక యీ బోర్డుపై అజమాయిషీకి, అప్పీలుకు అఖిలభారత కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు ఉండనే వున్నది. మీరు బెజవాడలో ప్యాసుచేసిన తీర్మానాన్ని మీరే బలపఱచకపోతే, మీకు వర్కింగు కమిటీమీద విశ్వాసమున్నట్లు నమ్మేట్లు? వర్కింగు కమిటీని బంధించడానికి మీకట్టి అధికారమున్నది? మీబాగోగులు ఆలోచించేవారుచేసిన తీర్మానాన్ని మీరు అంగీకరించకపోతే వారిపై మీకు విశ్వాసము లేనట్లు ప్రకటించినట్లు గ్రహించవలసియుండును. అప్పుడు మీకు కావలసిన కార్యవర్గము మీ రెన్నాటు చేసుకొని పని చేసుకోవలసియుండును. కాబట్టి వర్కింగు కమిటీ తీర్మానాన్ని ఆమోదించవలసినదని హెచ్చరిస్తున్నాను."

వర్కింగుకమిటీలో తీర్మానము ఏకగ్రీవముగ ప్యాసు అయినదా అని ఒకసభ్యుడు ప్రశ్నించగా మెజారిటీతో ప్యాసుఅయిందని అధ్యక్షులు చెప్పారు.

తర్వాత రహస్య సమావేశము జరిపిరి. ప్రేక్షకులను, పత్రికలవారిని బయటకు పంపిరి.

రంగాగారి సవరణ వోటింగు పెట్టబడెను. వోట్లు రహస్యబేలటు పద్ధతిని జరిగెను. సవరణకు అనుకూలురు 81 మంది; ప్రతికూలురు 97. ఆసవరణ వీగిపోయినట్లు ప్రకటించిరి. అసలు తీర్మానము నిమ్మట వోటులకు పెట్టబడి అత్యధిక సంఖ్యాకులచే ఆమోదింపబడెను.

తర్వాత శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారిచే ప్రతిపాదింపబడిన యీ దినపు తీర్మానము ఏకగ్రీవముగ ఆమోదింపబడెను.

"ఈ సభవారు ఏకగ్రీవముగ అధ్యక్షులు ప్రకాశంపంతులు గారిమీద విశ్వాసమును ప్రకటించుచున్నారు."

తీర్మానాన్ని బలపరుస్తూ వి. యస్. మూర్తి, మిడసలకంటి తిరుమలరావు, కల్లూరి సుబ్బారావు, అన్నాప్రగడ కామేశ్వరరావు ప్రభృతులు ఉపన్యసించిరి.

శ్రీ ప్రకాశంపంతులు గారు ఉచితరీతిని జవాబుచెప్పిరి. తర్వాత రాయలసీమలో తిరిగి ఏర్పడిన క్షామపరిస్థితుల విచారించుటకు శ్రీ టి. ఎన్. రామకృష్ణారెడ్డి, కె. కోటిరెడ్డి, కె. ఎస్. రాఘవాచారిగార్లను ఒక ఉపసంఘంగా ఏర్పాటుచేసిరి.

రిజిస్ట్రేషన్ ఫీజు (రు. 50,000/-) ఆమోదింపబడెను. ఎన్నికలనిమిత్తము జిల్లాలలో సొమ్ము వసూలుచేయుటకు నిశ్చయించిరి.

శ్రీ కె. వరదాచారిగారు వచ్చిన ప్రతినిధులకు, ప్రేక్షకులకు రాజమండ్రి నగర కాంగ్రెసు అధ్యక్షులు ఎ. వి. నాగేశ్వరరావుగారు చేసిన గొప్పఏర్పాటులకు, చక్కటి భోజనసదుపాయములకు రాష్ట్రసంఘ సభ్యుల తరఫున కృతజ్ఞతాభివందనములు తెలియజేసిరి.

రాత్రి 8-30 గంటలకు సభ ముగిసెను.

రాష్ట్రసమస్యను దూరంతీసుకుపోకండి

నా రాయబారం కష్టంగానే కనిపిస్తోంది

అసఫాలీగారి ప్రసంగం

చెన్నపురి, డిసెంబరు 23: తాము శాంతిమాత్రగా వచ్చినకార్యం జయమవునో, అపజయమవునో చెప్పలేమనీ, ఇతరతరకొన్ని సూచనలు చేశామనీ, కాన్‌స్టిట్యూషన్ అమలులో ఉన్న లోట్లు దిద్దామనీ, నాయకత్వం విషయంలో ఉన్న విభేదాలను అమాంతం మరిచిపోవటం మానవమాత్రుడికి ఎవరికీ సాధ్యంకాదనీ అసఫాలీగారు ఆంధ్ర కాంగ్రెస్ వర్కర్ల సమావేశంలో మద్రాసు మహాజనసభ హాలులో ఇవాళ ఉదయం మాట్లాడుతూ చెప్పారు.

ఆంధ్రజిల్లా కాంగ్రెస్ సంఘ అధ్యక్షులు జగన్నాథదాసుగారు మద్రాసు ఆంధ్రులదీ, తమిళులదీ అనీ, భాషాప్రయుక్తంగా రాష్ట్రాలను కాంగ్రెస్ త్వరలో నిర్మించగలదని ఆశిస్తున్నామనీ, నాయకత్వం విషయం తమిళనాడుకేగాక యావత్తు రాష్ట్ర దృష్ట్యా ఆలోచించాలనీ రాయబారాలు ప్రభుత్వంతో విఫలమైతే పోరాటానికి సన్నద్ధం అవాలనే దృష్టితో గూడా ఆలోచించాలని అసఫాలీగారికి విన్నవించారు.

ప్రకాశంగారి ప్రసంగం

శ్రీ ప్రకాశంగారు ఇల్లా చెప్పారు:-జగన్నాథదాసుగారు నాయకత్వ ప్రస్తావి తెచ్చారు కాబట్టి నేను మాట్లాడవలసి వచ్చింది. మనం ఇప్పుడు ఎన్నికల హడావిడిలో ఉండగా దానివిషయమై పెద్ద చెయ్యారాదు. ఎన్నిక లయ్యాక, నాయకుణ్ణి వారు ఎన్నుకుంటారు. ఇప్పుడు నాయకత్వవిషయమై వివాదపనికిరారు. ఎన్నికలుగా కుండానే ఇప్పటినుంచే నాయకత్వంకోసం పనిచేస్తూ ఉండటం అవివేకం (వినండి వినండి) ఒకస్థానిక పత్రిక బొమ్మలువేసి నాయకత్వవార్తను ప్రచురించగా దాన్నిగూర్చి పటేల్‌గారికి వ్రాశాను. అది సర్వాబద్ధమని, అల్లరి తనవుని ఆయన ఖండించారు.

తమిళనాడు తగాదా ఒక్కతమిళదేశానికే గాక యావత్తు రాష్ట్రానికి సంబంధించి, నాల్గుభాషా రాష్ట్రాలకు సంబంధించి ఉంది. ఈ విషయంలో మనము ఏమన్నా చెప్పి ఆయన్న కార్యం కష్టతరం చెయ్యటం మంచిదికాదు.

అసఫాలీ ప్రసంగం

అసఫాలీగారు సత్కారానికి కృతజ్ఞతలు తెలుపుతూ

ఆయుర్వేద ఔషధములు

శాస్త్రోక్తమైనవి దొరుకు సంస్థ.

చరకాశ్రమం (రిజిష్టర్డు)

95, పట్నంబజారు :: గుంటూరు.

బ్రాంచీలు: నరసాపురం, రాజమండ్రి. జిల్లాలు.

మూర్ఛ అపస్మారములకు సిద్ధౌషధం

ఈ మందును (Epilepsy & Hysteria Specific) 14-1-1946 మకరసంక్రాంతిరోజున తీసుకుంటే వెంటనే గుణ మిచ్చి వ్యాధిని శాశ్వతముగా కడుర్చును. ఏడురోజుల మోతాదు రు 5/- మందుగా పంపాలి. జాబులు ఇంగ్లీషులో వ్రాయుడు.

Kr. Badri Nath Singh,
Shubh Chintak Karyalaya,
CHITRAKOT, Dist. BANDA.

విరేచన బద్ధకం

ఉపేక్షచేయవద్దు

అట్లాచేస్తే

1. పొలపట
2. జీవశక్తి సన్నగిలుట
3. ముఖముమీద ముడతలు
4. చర్మముమీద పొక్కులు
5. నోటి దుర్వాసన
6. తలనొప్పి
7. తలదిమ్ము
8. కడుపునొప్పి
9. శరీరతత్వము బలహీనమొందుట
10. ఇంకా యితర జబ్బులకు కారణమగును

విరేచనబద్ధకమును పోగొట్టి దానివల్ల కలుగు యితర జబ్బులను నివారించుటకు మీరు ఆదరవదవలసినది

కాస్టఫీన్ మాత్రమే

అవి తీసికొనుండు చాలోలే

విరేచనకారి బిళ్లలు

CASTOPHENE

C. 3

6 SHOT REVOLVERS
NO LICENCE REQUIRED
AUTOMATIC REPEATER

6 గుండ్ల రివాల్వర్లు

లైసెన్సులేదు, ఆటోమాటిక్ రిపీటర్

దొంగలు, క్రూరమృగాలను బెదిరించే ఆటోమటిక్ రిపీటరు. అరుగుళ్లు ప్రేల్చి, నిజమైన రివాల్వరంత శబ్దంయిచ్చును. నిప్పురవ్వలుగూడ లేచును. క్రూరమృగాలు పక్షులను బెదిరించవచ్చును. లైసెన్సు అవసరం లేదు. ఖరీదు నెం. 7777 రు 6-8; 35 గుండ్లు వుచితము. నెం. 8888 రు 7-13 లు 45 గుండ్లు ఉచితము. నెం. 9999 రు 8-12; 55 గుండ్లు ఉచితము. 400 గుండ్లు రు5/- అయిల్ రు1-4 పోస్టేజివేరు. పైనతెలిపినవి యుద్ధంముందు ధరలు. 5 (2-57)

ALLIED TRADERS LTD., (A.P.M)LAHORE

FREE FREE FREE

YOUTH & MARRIAGE PROBLEMS

వివాహమైన ఏ స్త్రీ గాని పురుషుడు గాని వైవాహికసమస్యల గురించి తమకు పూర్తిగా తెలియనిచో క్షేమముగా నుండ గలరా? ఈ రోజులలో స్త్రీపురుషు లనేకులు తమ ఆరోగ్యమును ఆనందమును పోగొట్టు కొనుచున్నది కేవలము విషయపరిజ్ఞానమున వారు ఒక తరము వెనుకబడి యుండుటచేతనే. ప్రజల యోగక్షేమమునకై మేము మా పుస్తకములో సంతానము కోరిన దంపతిని కలుగుట, వివిధ వయసులలో పటుత్వము కాపాడుకొనువద్ధతులు. మీ అంగ నిర్మాణమందలి లోపములను జయించు మార్గములు, స్త్రీపారిశుద్ధ్యము మొదలగు వివాహ సమస్యల గురించి ఆధునిక శాస్త్ర పద్ధతులను తెల్పియున్నాము. సార్థకమగు వివాహము, సంతోషకరమగు మమగతనము, జవసత్వ నరీపూర్ణమగు ఆరోగ్యములకు మూలాధారమగు మానవజీవితాశయమును గురించి తెలిసికొనుటకు ఈ పుస్తకము నుపయోగించు కొనవలసినదిగా ప్రజలను మనఃపూర్వకముగా కోరుచున్నాము. విజ్ఞానవంతులగు నీ పుస్తకము మీకు ఉచితముగా పంపగలము. మాకు వ్రాయండి.

HYGIENIC PRODUCTS,
P.O. Box 145, Fort, Bombay.

కావలెను

గ్రేకిల్ అను బాలకలాతేల్ కొట్టి నేపులో నెరసిన వెంట్రుకలను నల్లపరచును. ఈ నూనె అమ్ముటకు యేజంట్లు కావలెను. అలా వెంట్రుకలు నల్లపడవని రుజువు చేస్తే రు 100/-ల బహుమతి. ఒక కోర్సుకు ఖరీదు రు 3/- లు. పోస్టేజి వేరు. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

GOOD LUCK CO., (A. P.)
Nisbet Road, LAHORE.

కండ పుష్టికరము ఆనందసుధ

సమస్తవ్యాధి హరము.

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి అండ్ సన్సు,

రాజమండ్రి. (M.S.M.Ry.)

మా హార్లిక్సు ఎక్కువ డబ్బు ఇవ్వకుడు

DRUG PRICE CONTROL

భారత దేశమునం దంతటను ప్రభుత్వము వారిచే విధింపబడిన

హార్లిక్స్

యొక్క చిల్లరగా అమ్ము గరిష్టధర సిసా ఒక్కంటికి

రూ. 3-6-0

దానికన్న ఎక్కువ ఇవ్వకుడు



ప్రజాక్షేమమునకై హార్లిక్సు లిమిటెడ్ వారిచే ప్రకటింపబడినది.

Copyright: Horlicks Ltd. JWT(E) LTD.



రు 10,000/-ల విలువ గల గడియారాలు వుచితముగా యిచ్చి వేయబడుచున్నవి.

ఫోటో కెమేరా రు 5-8-0 మాత్రమే

స్టాకు మితముగా వున్నది. ఆశాతంగము నొందకుండ యివుదే ఆర్డరు యివ్వండి. కన్ను మూసి, తెరచునంతలో యిది ఫోటోలను తీయును. యిబ్బంది లేకుండ. ప్రారంభకులు, తెలిసినవారు వాడవచ్చును: కెమెరా తీసే ఫోటోలన్నీ తీయును. దీని భాగా లన్నీ మేలైన పరికరములతో చేయబడినవి.



ఈ కెమెరా కొని. వినోదింపుడు. ధనము ఆర్జించుడు.

ఖరీదు:- దాక్సు కెమేరా, తదితర పరికరాలు సచిత్రమైన డైరెక్షనులతో సహా రు 5-8-0. స్పెషల్ రకము రు. 7-8-0. దీనిలో మేలైనవి రు. 11-4-0 లు రవాణా ఖర్చు రు 0-14-0 ఎక్కువ ఖరీదులో నాణ్యమైన కెమేరా. నచ్చకపోతే ఖరీదు వాపసు.

గమనిక: మా కెమేరా వ్యాప్తికరచుటకుగాను ప్రతి కెమేరాతో ఒక ఫ్రీగా బొమ్మగడియారం యివ్వడానికి నిశ్చయించాము. ఈ బొమ్మగడియారం అందానికి పడేసు గ్యారంటి 2 కెమేరాలు కొంటే. 2 బొమ్మగడియారాలు. పోస్టేజి వుచితం. 7 (2-150)

IMPERIAL CORPORATION (A.M.) HALQA. No 22. AMRITSAR.

కాంగ్రెస్ ప్రచారం

శిద్దవటం తాలూకా (కడపజిల్లా) కాంగ్రెసు సంఘ యాజమాన్యాన మాధవరం గ్రామంలో ఈ 14 వ తేదీన గాజులపల్లి వీరభద్రరావు, ఎం. నారాయణశ్రేష్ఠి, నాగిరెడ్డి సుబ్బారెడ్డిగారలు బహిరంగసభ జరిపారు. రామన్న ఎన్నికలను గురించి, కాంగ్రెసును గురించి ఉపన్యసించారు.

శిద్దవటం తాలూకా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నెహ్రూ రీడింగ్ రూంలో సమావేశమైనారు. రాజంపేట నియోజకవర్గం తరపున అభ్యర్థిని నియోగించేముందు ఆ విషయమై రాష్ట్ర పార్లమెంటరీ బోర్డు తాలూకా కాంగ్రెస్ కార్యవర్గంతో సంప్రతించడం అవసరమని తీర్మానించారు.

కాళే నాగేశ్వరరావు, పర్వతనేని వెంకటసుబ్బయ్య, (తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు,) కలగర సత్యనారాయణగారు నూజివీడు తాలూకాలోని అన్ని గ్రామాలలో తిరిగి కాంగ్రెస్ ప్రచారం చేశారు.

ఉండ్రాజవరం గ్రామంలో గ్రామ యువజన కాంగ్రెస్ ఆధిపత్యాన జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తుమ్మలపల్లి నారాయణమూర్తిగారి అధ్యక్షతన కింద బహిరంగసభ ఈ 15-న కాంగ్రెస్ ప్రచారం జేశారు. రామకుమారవర్మగారు ఉపన్యసించారు.

కావరపుకోటలో (పశ్చిమ గోదావరి జిల్లా) గ్రామకాంగ్రెస్ సంఘంవారు, వి. ఎల్. ఎన్. మూర్తిశర్మగారి అధ్యక్షతన ఈ 15 న సమావేశమై కాంగ్రెస్ పతాకాన్ని ఊరేగించి ప్రచార సభ జరిపారు.

ఉ॥ వి॥ జిల్లా కాంగ్రెస్ సంఘ ప్రధాన కార్యదర్శి గొతు లచ్చన్న, కప్పగంతుల సుబ్బారావు, బంకపల్లి కృష్ణశాస్త్రిగారు ఇప్పటి ఉత్కళ రాష్ట్రానికి కలుపబడిన గంజాంజిల్లాలో జరుగబోయే జిల్లాబోర్డు ఎన్నికలకు నిలబడ్డ కాంగ్రెసు అభ్యర్థిని బలపరచటానికి పర్లాకిమిడి మున్నగు గ్రామాదుల్లో సభలు జరిపారు. కాంగ్రెసు అభ్యర్థులకే ఓట్లనివ్వాలని ఉద్బోధించారు.

బుక్కపట్నం

కల్లూరు సుబ్బారావుగారి అధ్యక్షతను ఈ 13 న తాలూకా కాంగ్రెసు కమిటీవారు సభచేశారు. అధ్యక్షులతోపాటు, నీలిరసంజీవరెడ్డి, పోనరసింగరావుగార్లను, మహాత్ముని చిత్రపటాన్ని ఊరేగించారు. కల్లూరు సుబ్బారావుగారు ఉపన్యసిస్తూ కమ్యూనిస్టులు కాంగ్రెసు బురఖాతో జరుపుకొన్న దౌర్జన్యాలను ఖండించారు. తమ సంచార ఆనుభవమును తెలుపుతూ, తాలూకాలోని ప్రజలకు పూర్వంకంటె కాంగ్రెసుపై విశ్వాసం ఘాలారెట్లు అధికమైనది ఈ డివిజన్‌లో కాంగ్రెసు అఖండ విజయాన్ని గాంచనం నిజం అని చెప్పారు.

పెరవలి

తణుకు తాలూకా కాంగ్రెసు సంఘ సర్వసమావేశం ఈ 16 న పెరవలిలో నడింపల్లి తిరుపతిరాజుగారి అధ్యక్షతను జరిగింది. తాలూకా అన్ని ప్రాంతాలలో ఆఫీసులు పెట్టి ఎన్నికల ప్రచారానికి తగు ఏర్పాట్లు చేయడానికి తీర్మానించారు. రాత్రి కాంగ్రెస్ డోక్కిసభ చెప్పబడింది.

ఉండ్రాజవరం

తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారి అధ్యక్షతను యువజన కాంగ్రెస్ వారి సభ ఈ 15 న జరిగింది. రామకుమారవర్మ నడింపల్లి తిరుపతిరాజు, మహమ్మద్ అనీఫ్‌గారలు ఉపన్యసించారు. కమ్యూనిస్టు పంథాను విమర్శించారు.

పెదపాలెం

పెదపాలెంలో ఈ 16 న యువజన సంఘంవారి యాజమాన్యాన పట్టికొండ రామయ్యగారి బృందం క్రిష్ణ రాయబారం బుర్రకథ చెప్పారు. కథ తరువాత పుత్తుంబాక శ్రీరాములుగారి అధ్యక్షతను సభ జరిగింది. మాలెంపాటి వెంకటపతయ్యగారు కాంగ్రెసుకే ఎందుకు ఓటివ్వాలో వివరంగా చెప్పారు.

రామన్నపేట

గుడిపెట్ల సత్యనారాయణగారి అధ్యక్షతను ఈ 15 న సభ జరిగింది. కొరారు వెంకటేశ్వర్లు సభను ప్రారంభించారు. డాక్టరు జి. నారాయణరావు, బాణాల లక్ష్మణాచారిగారలు రాబోయే ఎన్నికలలో కాంగ్రెసుకు అఖండ విజయం చేకూర్చాలి అని చెప్పారు. ఆర్. పూర్ణానందాచారి, ఎం. వెంకటేశ్వర్లు, పాపాలు రామకోటయ్యగారలు స్వాతంత్ర్య పోరాటం అనే బుర్రకథను చెప్పారు.

నీతారామశాస్త్రిగారు

రాజమండ్రి, డిసెంబరు 19: వివేకవర్ధిని స్థాపకులు గొల్లపూడి సీతారామశాస్త్రిగారు స్థానిక జీవకారుణ్యసమాజానికి విచ్చేసినారు. అక్కడి పనినిచూచి సంతసించినారు. (స్వ. వి.)

వార్తావళి

తిరుత్తణికో ఆదివేటివ పట్టిచ్చువాట్టూ దార్లసభ ఈ 16 న జరిగింది. జి. సుబ్రహ్మణ్యంరెడ్డిగారు అధ్యక్షతవహించారు. డైరెక్టర్లగా బి. సుబ్రహ్మణ్యంరెడ్డి, జి. టిస్. రంగాచార్యులు, రాధాకృష్ణమూర్తి నాయుడు, రంగప్పనాయుడు, శ్రీనివాసులునాయుడు, లింగనేలురెడ్డి, రామానుజులురెడ్డిగార్లను ఎన్నుకున్నారు. అధ్యక్షు, ఉపాధ్యక్షు, కోశాధ్యక్షుల ఎన్నిక వాయిదావేశింది.

* * *

తిరుత్తని తాలూకాలో వర్షాభావం వల్ల పైర్లు పాడైపోయినవి. పట్నంలో బియ్యం సప్లయి చాలడంలేదు.

శ్రీకాకుళంలో 16 వ తేదీన తొన్నల గడ్డ సత్యనారాయణమూర్తిగారు శంకరభగవానుని గురించి, గీతాబోధను గురించి ఉపన్యసించారు.

* * *

హరికథాపితామహులు కీ. శే. శ్రీమద్జాడ ఆదిభట్ల నారాయణదాసుగారి జ్ఞాపకార్థం స్థాపించిన హరికథాభివర్ధనీ సమాజంలో (కంటకాపల్లి రైల్వేస్టేషనువద్ద) శిష్యులు 15, 16, 17 వ తేదీలను గొప్ప ఉత్సవం జరిపారు. నారాయణదాసుగారి పేర 17 వ తేదీన పేదలకు అన్నదానం చేశారు.

* * *

ఆముదాలవలస అన్నదానసమాజస్థాపకులు చామర్తి హుమ్మాచార్యులుగారి అకాలమరణానికి సంతాపం తెలుపుతూ బొడ్డుపల్లి రాజగోపాలరావుగారి అధ్యక్షతన ఈ 16 న సభజరిగింది.

* * *

ఆముదాలవలస బోర్డుహైస్కూలులో నిర్బంధవిద్యను అమలుపరచిన కారణం చేత విద్యార్థులసంఖ్య 150 నుంచి 800 కు పెరిగింది. ఇదివరలో ముగ్గురు ఉపాధ్యాయులుండేవారు, ఇప్పుడు 9 మంది అయినారు.

* * *

భీమవరం పాప్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గ సమావేశం ఈ 14 న జరిగింది. అనకాపల్లి వర్తక సమస్తాలకు జరుగుతున్న అక్రమాలను నిరసించారు.

* * *

సత్తెనపల్లిలో ఈ 8 వ తేదీన ఎం. బసవపున్నయ్య, వావిలాల గోపాలకృష్ణయ్యగారలు బహిరంగసభజరిపి "ఎన్నికలు-కమ్యూనిస్టుల పైఖరి" అనే విషయాలను గురించి ఉపన్యసించారు. నందిగామ, పజిదం, సత్తెనపల్లి చేనేతకార్మికులు సభలు కట్టుకొనివచ్చారు.

* * *

పల్నాడుతాలూకా 11 గ్రామాలలో కమ్యూనిస్టులు ఎన్నికల ప్రచారం జరిపారు. సభలలో పి. వి. శివయ్య, మాదల వీరభద్రరావుగారలు ఉపన్యసించారు. సరజాల బహిరంగసభలో బసవపున్నయ్యగారు ఉపన్యసించారు.

* * *

జి. సి. కొండయ్యగారి అధ్యక్షతకింద నెల్లూరుజిల్లా రైతుసంఘ కార్యవర్గ సమావేశం ఈ నెల 8 వ తేదీన జరిగింది. కొన్నితీర్మానాలు చేశారు.

* * *

భట్టిప్రోలు పట్టణ చేనేతపారిశ్రామిక సంఘ కార్యవర్గ సమావేశం ఈ 11 న జరిగింది. నూలు కోటాలు పెంచవలసిందని మద్రాసు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసుకున్నారు.

* * *

బాపట్లతాలూకా మర్రిపూడిలో ఈ 15 నుంచి 19 దాకా దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు జరిగినవి.

* * *

గుడివాడలో కొండపిటి భీమయ్యగారి అధ్యక్షతను ఈ 16 న పట్టణ గౌడసుహృత్సభ జరిగింది. మరిచు పోతురాజుగారు అధ్యక్షులుగా, సాంబి ధర్మారావుగారు ఉపాధ్యక్షులుగా, సాంబి వెంకటచలపతిగారు కార్యదర్శిగా, జన్ను సుబ్బారావుగారు సహాయ కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

* * *

పామర్రులో ఈ 15 న ప్రభల వెంకటసుబ్బయ్యశాస్త్రిగారి అధ్యక్షతను భారతీ సమితిసభ జరిగింది. కోనంటి దుర్గా మల్లికార్జునరావుగారు రంగనాథ రామాయణమును విమర్శించారు.

* * *

మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె. ఏ. బయర్స్‌గారు స్థానిక కోర్టుల తనిఖీ సందర్భంలో బందరు ఈ 17 న వచ్చారు. బార్ అసోసియేషన్ వారు వారికి అల్పాహార విందుచేశారు.

* * *

బెజవాడలో ఈ 17 నందిపాటి రామమోహనరావుగారు గౌరవ న్యాయాధిపతి అయిన సందర్భంలో వారికి టీపార్టీ ఇవ్వబడింది. గంపలగూడెం రాజాగారు ఆ సభకు అధ్యక్షతవహించారు. రాజాగారికి ముద్దా నారాయణశర్మ (వైస్ చైర్మన్) గారు పౌర స్వాగతపత్రాన్ని ఇచ్చారు. గొల్లపూడి నరసింహారావుగారు ఉపన్యసించారు. కవిపండిత సన్మానం జరిగింది.

పత్తనపల్లిలో తాలూకా పశుప్రదర్శనం జనవరి 6 న జరుగనుంది.

* * *

ఆంధ్రదేశ బంగారు జెండి పరివారల సంఘంవారు ఏలూరులో ఈ 13 న మోతే గంగరాజుగారి స్మారకసభను జరిపారు. పెద్దపోలు సూర్యనారాయణరావు, అలుగోలు గంగరాజు, అలుగోలు వీరభద్రరావు, దేవాలుల నరసింగరావు, యలమంచిలి వెంకటాచార్యులు కవిగారలు మున్నగువారు సామధూతిని వెల్లడించారు.

* * *

కర్నూలులో మహిళాసభవారు ఈ 15 న సభజరిపారు. మద్రాసు స్త్రీసేవా సదనం అగ్రగామైన శ్రీమతి పి. ఎ రిజాతంగారు ఉపన్యసించారు. కర్నూలులో ఒక దళాన్ని ఏర్పాటుచేయవలసిన అవసరాన్ని చెప్పారు. శ్రీమతి జాన్ పతిగారు యిందుకుగా నియమింపబడ్డారు.

* * *

ఉ॥ వి॥ జిల్లా హరిజన సంఘ కార్యదర్శి మద్దెల లక్ష్మీనారాయణగారు నైలుపోయిన్నప్పుడు ఖరగ్‌పూరులో గాంధీజీకి ఖాదీ మాల వేసి నమస్కరించారు.

* * *

పటమటలో యువజనసేన కాంగ్రెస్ వారు ఈ 16 న పెతూరి నాగభూషణంగారి అధ్యక్షతను జయప్రకాశనారాయణ జయంతిచేశారు. భూపతి కోటేశ్వరరావుగారు జయప్రకాశనారాయణగారి జీవిత విశేషాలను చెప్పారు.

* * *

తెనాలిలో ఈ 16 న త్యాగరాజ సంగీతసభవారి ఆధ్వర్యాన, మలుసు శివానందశాస్త్రిగారి అధ్యక్షతను బలిజేపల్లి సీతారామశాస్త్రిగారు పాటకచేరీ చేశారు.

* * *

విజయనగరంలో స్థానిక అభ్యుదయ రచయితల సంఘవార్షికోత్సవం పిలకా గణపతిశాస్త్రిగారి అధ్యక్షతను ఈ 16 న జరిగింది. శ్రీంతి కృష్ణమూర్తిగారు చిత్రించిన సరజాడ అప్పారావుగారి చిత్రాన్ని గణపతిశాస్త్రిగారు ఆవిష్కరించారు. అ. నరసింహశర్మ, కిరొంబి రంగాచార్యులుగార్లు ఉపన్యసించారు. చిత్రప్రదర్శనశాల తెరువబడింది. పైడిరాజుగారి కళాశాలను అప్పలస్వామిగారు ప్రశంసించారు.

* * *

నరసారావుపేటలో స్థానికరాష్ట్రీయ స్వయంసేవా సంఘంవారు శివాజీ జీవితాన్ని గూర్చి తెనాలి స్వయంసేవా సంఘ సభ్యులచే బుర్రకథను చెప్పించారు.

* * *

జొన్నాడుల రామస్వామిగారు తెనాలి పాతపేటలో భగవద్గీతా జయంతి ఉత్సవాలను పయోప్రదంగా జరిపారు. 15 తేదీ జరిగిన ఉత్సవానికి సబ్‌జడ్జి జి. కృష్ణమూర్తిగారు అధ్యక్షులు.

* * *

బాపట్లతాలూకా అన్నపరం గ్రామ కాంగ్రెస్ సభ్యులు కారంచేటి విశ్వనాథంగారి అధ్యక్షతన సమావేశమై, పంగులూరి శంకరయ్యగారిని తమ సంఘానికి అధ్యక్షులుగాను, నంగిసేని చౌదరిగారిని కార్యదర్శిగాను, 5 సభ్యులుగల కార్యవర్గాన్ని యెన్నుకున్నారు.

* * *

కల్యాణదుర్గం తాలూకా చెట్టూరులో గ్రామ కిసాన్ కాంగ్రెసువారు ఈ 15 న జయం, క్రిష్ణయ్యగారి అధ్యక్షతను సమావేశమైనారు. చెట్టూరులో భూమిపిస్తు లేమిషన్ ఇవ్వాలి. పశువులకు గడ్డిసప్లయి చేయాలి. అని ప్రభుత్వాన్ని కోరారు. ముస్తుంబాక తమ్మారప్పగారిని అధ్యక్షులుగా, కోడిపాకుల విశ్వనాథంగారు కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

ఆంధ్రమెడ్యూల్డుతరగతుల సంఘసమావేశం

రాజమండ్రి, డిసెంబరు 20: ఆంధ్రరాష్ట్రమెడ్యూల్డు తరగతులసంఘం రాయుడు గంగయ్యగారి అధ్యక్షతకింద నిన్న సమావేశమైంది. బి. ఎస్. మూర్తి, వేముల పూర్ణయ్య, జి. వెంకన్న, తదితరులు ఈ సభలో పాల్గొన్నారు. పౌర్ల మెంటరీ రాయబారుపదవిని, భావిరాజ్యాంగాన్ని, కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికనుకూడా చర్చించారు. (స్వ. వి.)

వయోజన విద్యావ్యాప్తి

చీరాల, డిసెంబరు 18: నవయౌవన విద్యాలయగోష్ఠి విచారణ సభ గ్రేండ్ కాంగ్రెసు కమిటీవారి ఆధ్వర్యాన నిన్న జరిగింది. జూలగంటి కోటయ్య శ్రేష్ఠిగారు అధ్యక్షులుగా, గాదిరెడ్డి సాంబమూర్తిరావుగారు కార్యదర్శిగా, తటవర్తి బసవయ్య శ్రేష్ఠిగారు కోశాధికారిగా, కడలి జగ్గారావు, శ్రీమన్ కె. నరదాచారిగారలు సభ్యులుగా కార్యవర్గం, ఎన్నుకోబడింది. కాందూరి నరదాచార్యులుగారి అధ్యక్షతను సభ జరిగింది. చీరాల రాఘవయ్య, కడలి జగ్గారావు, జి. సాంబమూర్తిరావు, సంబరబోయిన నాగేంద్రుడుగారలు విద్యాభ్యాస అవసరాలను గూర్చి ఆశయాలను చెప్పారు. (స్వ. వి.)

ఫ్రీ యిండియా జనరల్ ముందుకు నడుచుచున్నది

క్రొత్త జీవిత భీమా వ్యాపారము (యథార్థపు అంకెలు)

1942	... ... రూ.	37,22,916
1943	... ... రూ.	45,15,992
1944	... ... రూ.	76,29,933

గతసాలులో 69% హెచ్చు

చెల్లించిన క్లెయిములు రు. 38,04,000/- లు మించినవి.

జీవితము, అగ్ని, ప్రమాదము, కారు భీమాకుగాని ప్రాతినిధ్యమునకుగాని ఉత్తమ సంస్థ

ఫ్రీ యిండియా జనరల్ యిన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్,

హెడ్ఆఫీసు: కాకినాడ.

స్థాపితము 1934.

ఛేర్మన్	లైఫ్ మేనేజరు	మేనేజింగ్ డైరెక్టర్
సర్ పడంపట్ సింఘానియా, కేటి.	ఆర్. ఎన్. చోప్రా బి. ఏ., ఎల్ఎల్. బి.	ఎన్. కే. భార్గియా బి. ఏ., ఎఫ్. సి. ఐ.

ఇన్‌స్పెక్టర్లు, చీఫ్ ఏజంట్లు మరతులకు వ్రాయుడు. మద్రాసు బ్రాంచి: 11, లింగి చెట్టీవీధి

చక్కని కేశముల కిటుకు



వెంట్రుకలు పొడుగ్గా అందంగా వుంచుకొనే మార్గం చాలా సులభం. స్వస్తిక్ పరిమళ కాస్టరాయిల్ వాడే వారందరికీ తెలుసీ కిటకు సున్నితమైన పరిమళంగల ఈ తైలాన్ని రోజూ మర్దనా చేస్తే సరి.

స్వస్తిక్ పరిమళ కాస్టర్ ఆయిల్

10/5

స్వస్తిక్ కాంతి సబ్బు వాడి చూడండి. మీ శరీరకాంతి తప్పక వృద్ధి చేస్తుంది.

స్వస్తిక్ ఆయిల్ మిల్సు లి., బొంబాయి, 15.

సేల్సు ఏజెంటు: 158 బి, బాడ్రే, జి. టి., మదరాసు.

పుట్లు కనికట్టు మాదిరి మాయమగును!

కూటికూర ఆయింటుమెంటు Cuticura Ointment చర్మ వ్రణాలను, రేపు క్రిములను రూపు మాపుతుంది.

కూటికూర ఆయింటుమెంటు

CUTICURA OINTMENT



జలుబుచేసెనని అనుమానం కలిగితే అత్యవసరమగు అత్యావశ్యకతకు వేచియుండవద్దు. వెంటనే ఆ జలుబును అరికట్టండి. టసనాల్ నిరపాయంగాను అమోఘంగాను జలుబును నివారిస్తుందని డాక్టర్లకు తెలుసును. అందువల్ల వారు దీనిని నిస్సందేహంగా సిఫారసు చేస్తారు. టసనాల్ మీకు జలుబు వస్తుకాకుండ కాపాడుతుంది.

TUSSANOL For COUGHS

MARTIN & HARRIS LTD., CALCUTTA

S O N A L సోనాల్

గజ్జి, పక్కులు, యెగ్జిమ, మొటిమలు
తదితర చర్మవ్యాధులకు బాగాపనిచేయును.

ఏజంట్లు

T. N. C. NAGALINGAM PILLAI & SONS,
CHEMISTS, MADURA.

BIO - SARASA
బయో సరస

రక్తమును శుద్ధిపరచు
టానిక్.



GILLETTE
Blades

జిలెట్ బ్లేడ్స్
బ్లూ జిలెట్ బ్లేడులు
5 బ్లేడుల ప్యాకెటు రు 1/-
"స్టాండర్డు" జిలెట్
12 బ్లేడుల ప్యాకెటు రు 1/8

క్షౌరపద్ధతిలో నిజమైన పరీక్ష యేమిటంటే, శుభ్రంగాను నిర్దుష్టంగాను, నున్నగాను క్షౌరంచేయుట. జిలెట్ యీ పరీక్షలో బాగా ప్యాసవుతుంది కనుకనే ప్రపంచమంతటా లక్షల కొలదిప్రజలు దీనినే వాడుతుంటారు.

తయారీంపు యింకను మితంగానేవున్నది. కాబట్టి మీకు దొరకే జిలెట్ బ్లేడ్లను జాగ్రత్తగా వాడుకోండి. అవి క్షేమమైనవి!

Gillette

చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టును. ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తదనము. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సంశయముగా పోవును చెవిటివారుస్వచ్ఛముగావిందురు చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తి చెవుడైనను, తీరనిచెవుడైనను, జ్వరమువలనగాని, నరములబలహీనతవలనగాని గొంతునవలన గాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనుమానము లేకుండ మానును చీముకారుటకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును ఈఔషధముచే వేనకువేలు చెవిటివారు బాగుగా విన గల్గుచున్నారు ధర రు 10 పోస్టేజి వేరు

ఏజంట్లు:—అప్పా అండు కంపెనీ, 286, చైనాబజారురోడ్డు, మద్రాసు.

సురజీమల్స్
వజ్రములు,
313, ఎస్ఫ్లనేడ్, మదరాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the
Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras

శిస్తు రెమిషన్: రెండవపంటకు నీరు

అమలాపురంలో ప్రభుత్వ సలహాదారుని హామీ

అమలాపురం, డిసెంబరు 17: మద్రాసు ప్రభుత్వసలహాదారు ఇ. ఎం. గేలో నెగారు, జిల్లాకలెక్టరు, సూపరింటెండింగు ఇంజనీర్లగార్లతో నిన్న మొన్న తాలూకాలో పర్యటనం చేశారు. తుపానుదెబ్బకు పూర్తినష్టానికి పాల్పడ్డ కొమరగిరిపట్నం, బెండమూర్లంక, సామంతకుర్రు నల్లపల్లి వగైరా గ్రామాలను చూచారు. బాధితుల విజ్ఞప్తులు విన్నారు. పన్నుల రిమిషను విరివిగా గ్రాంటుచేయబడుతుంది. రెండవపంటకు నీరుసమృద్ధిగా సప్లయి అవుతుంది. రెండవపంటకు సదుపాయాలన్నీ వీలుకు ఉచితంగా ఇవ్వబడుతవి అని వాగ్దానం చేశారు.

గుంటూరులో స్ట్రాతీ

గుంటూరు, డిసెంబరు 19: మద్రాసు ప్రభుత్వపు సలహాదారు స్ట్రాతీగారు సతీసమేతులై నిన్న ఇక్కడికి వచ్చారు. జిల్లా కలెక్టరు, జిల్లా సూపరింటెండెంటు గారలు మున్నగువారు వారికి స్వాగతం ఇచ్చారు. 5 వ జార్జి పురమందిరంలో నిన్న దర్బారు జరిగింది. అబ్దుల్ అజీజ్, నూనె గోవిందరాజులు చెట్టి (బీరాల) జి. వి. గోపాలరావు చౌదరి (రేపల్లె) గార్లకు బిరుదులు నిచ్చారు. పి. వెంకయ్య నాయుడుగారికి సర్టిఫికెట్ నిచ్చారు. తరువాత స్ట్రాతీగారు సైనికుల విశ్రాంతి గృహానికి శంకుస్థాపనచేశారు. తరువాత స్ట్రాతీదంపతులు జిల్లా రెడ్ క్రాస్ భవనానికి విచ్చేశారు. అక్కడ లేనీటి విందు ఇవ్వబడింది. ద్వారకాబాయి (కార్యదర్శిని) రిపోర్టుచేశారు. స్ట్రాతీసతీమణిగారు రెడ్ క్రాస్ సంఘాల అవసరాన్ని చెప్పారు భారత నారీమణులు తమ విశ్రాంతికాలంలో, రెడ్ క్రాస్ సంఘాల్లో పనిచేయాలని చెప్పారు. వీరపిల్లలకు, స్త్రీలకు స్ట్రాతీసతిగారు రెడ్ క్రాస్ సంఘం తరఫున కొత్తబట్టలను ఇచ్చారు. గుంటూరు సుబ్రహ్మణ్యంగారి వందనాలతో సభ ముగిసింది. (స్వ. వి.)

నిడుబ్రోలులో స్ట్రాతీ

నిడుబ్రోలు, డిసెంబరు 18: మద్రాసు ప్రభుత్వ ప్రధాన సలహాదారు సర్ స్ట్రాతీగారు సతీసమేతంగా ఈరాత్రి 10 గంటలకు ఇక్కడికి వచ్చారు. వారివెంట పి. వి. కృష్ణయ్యచౌదరిగారు, జిల్లా కలెక్టరు, తెనాలి డిప్యూటీ సూపరింటెండెంటు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గారులు వచ్చారు. నిడుబ్రోలు, పొన్నూరు పంచాయితీబోర్డువారు సర్ స్ట్రాతీగారికి స్వాగతపత్రం సమర్పించారు. ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటుచేయవలసిందనీ, పొన్నూరు తాలూకా హెడ్ క్వార్టర్సు చేయవలసిందనీ ఈ సన్మానపత్రంలో కోరారు. ఆలోచించి తగినఏర్పాట్లు చేస్తామని స్ట్రాతీగారు సమాధానం ఇచ్చారు. (స్వ. వి.)

"స్వాతంత్ర్య సమరం ఇంకా ముగియలేదు"

రాజమండ్రి, డిసెంబరు 19: పట్టణ కాంగ్రెస్ సంఘంవారు పాలకోడేటి సుబ్రహ్మణ్యమూర్తిగారి అధ్యక్షతను నిన్న సభచేశారు. ఎం. అనంతశయనం అయ్యంగారు, కె. వరదాచారి (చిత్తూరు) రామచంద్రుని వెంకటప్పగారలు స్వతంత్రసమరం ఇంకా ముగియలేదు. అగ్నిసంధంలో దిగడానికి సిద్ధంగా ఉన్నవారినే శాసనసభలకు నిలబెట్టాలి అని చెప్పారు. అధ్యక్షులు, కాంగ్రెసు ప్రచారకులు విద్యుత్సంతో స్వాతంత్ర్యసిద్ధికి పాటుపడాలి అన్నారు. సమరం ఇంకా ముగియలేదు. అధికార వ్యామోహంలోపడి తగవులకు దిగరాదు అనీ చెప్పారు. స్వ. వి.

కాంగ్రెసుకే మీవోట్లు

తెనాలి, డిసెంబరు19: జనాబ్ అబ్దుల్ వాబుసాహెబ్ గారి అధ్యక్షతను 7 వ వార్డు అసఫాలీచౌకులో సభ జరిగింది. జనాబ్ మొహమ్మద్ ఇస్మాయిలుసాహెబుగారు జాతీయపతాకాన్ని ఎగరేశారు. మంతెన వెంకటరాజు, కల్లూరి చంద్రమౌళి, మొహమ్మద్ ఇస్మాయిల్ సాహెబ్ వి. గోపాలరెడ్డి, బాబాసాహెబు గారలు కాంగ్రెస్ ఆదర్శాలను విపులంగా చెప్పారు. కాంగ్రెస్ అభ్యర్థులకే ఓట్లు నివ్వాలి అని ప్రజలను హెచ్చరించారు. (స్వ. వి.)

సంస్థాన రైతుల మహాసభ

రంగా అధ్యక్షత

నిడుబ్రోలు, డిసెంబరు 18: అఖిల భారత సంస్థానరైతుల మహాసభ జనవరి మొదటివారంలో ఉదయపూర్ (రాజపుటానా) లో ఆచార్య రంగాగారి అధ్యక్షతన జరుగుతుంది.

అఖిలభారత సంస్థానప్రజల మహాసభ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారి అధ్యక్షతను అదే సమయంలో అక్కడ జరుగుతుంది అని తెలుస్తున్నది. (స్వ.వి.)

సార్జెంటు స్కీములవల్ల ప్రయోజనంలేదు

రాజమండ్రి సభలో డా॥ పట్టాభి ప్రసంగం

రాజమండ్రి, డిసెంబరు 19: ట్రైనింగ్ కాలేజిహాలులో డాక్టర్ కరంచంద్ వాడే (ప్రిన్సిపాల్) గారి అధ్యక్షతను సభజరిగింది. డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు ఉపన్యసించారు. సార్జెంటు స్కీమును గూర్చి ముచ్చటిస్తూ, ఆ స్కీములవల్ల మన దేశానికేమీ లాభంలేదు. దీనివల్ల 50 సంవత్సరాలకుగాని నిరక్షరులు దేశంలో లేకుండాపోరు అనీ, తామే అధికారంలో ఉంటే 5 సంవత్సరాలలో దేశంలో ప్రతివారినీ చదివేట్లూ, వ్రాసేట్లూ చేస్తాము అని చెప్పారు. పరీక్షల విధానం విద్యార్థుల అభివృద్ధికి భంగకరం అన్నారు. 100 మందికి చదవను వ్రాయను నేర్పినవారికే డిగ్రీ ఇవ్వాలి అనీ డాక్టర్ గారు చెప్పారు. (స్వ. వి.)

లోకల్‌బోర్డు ఉద్యోగుల సభలు

కాకినాడ, డిసెంబరు 17: రాష్ట్రీ లోకల్‌బోర్డు ఉద్యోగులు, లోకల్‌బోర్డు ఇంజనీరింగ్ సబార్డినేట్ల సభల సన్మాన సంఘాధ్యక్షులు ఎం. వి. రాజరత్నంగారు ఇలా తెలుపుతూన్నారు: చామర్లకోటలో ఈ దినవ తెలుపబడిన సభలు జరుగుతవి. ప్రతినిధులకు వసతి మున్నగు సౌకర్యాలు ఏర్పాట్లు చేయబడినవి. ప్రతినిధులూ ఆహూతులూ రాగోరుతూన్నారు.

ఈ 23 న, కె. సుబ్బరాజు (పి. గో. జిల్లాబోర్డు సెక్రటరీ) గారి అధ్యక్షతను, రాష్ట్రీలోకల్‌బోర్డు ఉద్యోగుల సమావేశం జరుగుతుంది. బులుసు బుచ్చిసర్వారాయుడు (కృ. గో. జిల్లాబోర్డు ప్రెసిడెంటు) గారు సభను ప్రారంభిస్తారు. కొమ్మిరెడ్డి కేశవరామమూర్తి నాయుడుగారి అధ్యక్షతను వస్తుకళాప్రదర్శనం జరుగుతుంది. ఎం. చి. అంకయ్యగారు ప్రదర్శనప్రారంభంచేస్తారు. ఆనాడే లోకల్‌ఫండు డాక్టర్ల సమావేశం జరుగుతుంది. ఆనాడే, ఎస్. కనకరాజుపంతులుగారి అధ్యక్షతను రాష్ట్రీలోకల్‌బోర్డు యింజనీరింగ్ సబార్డినేట్ల 2 వ సమావేశం జరుగుతుంది. టి. లోకనాథం ముదల్యారుగారు సభను ప్రారంభిస్తారు. (స్వ. వి)

కడప జిల్లాబోర్డు ఉద్యోగుల సభ

కడప, డిసెంబరు 20: జిల్లా బోర్డు ఉద్యోగుల సమావేశము డి. రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. పి. రాఘవరెడ్డి (బోర్డు అధ్యక్షులు) గారు సభను ప్రారంభించారు, ఆర్. రాధాకృష్ణన్ (సంఘకార్యదర్శి) గారు నివేదికను చదివారు. జీతాలుపెంచాలా మున్నగు విషయాలలో లోకల్‌బోర్డు ఉద్యోగులకు ప్రభుత్వోద్యోగులకు ఇచ్చేజీతాలుపెంచాలా ఉండాలని తీర్మానించారు. స్వ. వి.

బాపట్ల తపాలా బంట్రోతుల సభ

చీరాల, డిసెంబరు 18: ద్రాక్షారం రామయ్యగారి అధ్యక్షతను నిన్న రాష్ట్రీయ పోస్టుమెను యూనియను బాపట్ల తాలూకా బ్రాంచి పనివారల సభ జరిగింది. వై. పుల్లయ్యనాయుడుగారు గారు సభను ప్రారంభించారు. సభవారు పోస్టుమెనులకు, పావరకులు, యూనిఫారాలు, గొడుగులు సప్లయి కావాలి. ఇంటి అద్దె మంజూరు చేయాలి. చీరాలలోని పోస్టుమెనులకు కూర్చుని పనిచేసుకోటానికి బల్లలు సీటలు కావాలి. చీరాల బాపట్లలో అదనంగా పోస్టుమెనులను ఏర్పాటు చేయాలి అని కోరారు. వి. సి. హెచ్. వి. సుబ్బయ్యగారిని రాబోయే రాష్ట్రీయ సభకు ప్రతినిధిగా పంపటానికి తీర్మానించారు.

గ్రంథాలయసేవక సభ

టి. రామచంద్రరావుగారు బందరు నుంచి ఇలా తెలుపుతున్నారు. "ఆంధ్రదేశ గ్రంథాలయసేవక ఆరవ మహాసభ ఈనెల 27,28,29-వ తేదీలన రావుసాహెబ్ ఆర్. రాజారావుపంతులు (వి. ఏ. బి. ఎల్) గారి అధ్యక్షతకింద ఏలూరులో జరుగుతుంది. కవిసార్వభౌమ దుర్భాకరరాజశేఖర శతావధానిగారికి, మారేపల్లి రామచంద్రకవిగారి అధ్యక్షతన సన్మానం జరుగుతుంది."

ఆంధ్రనాటక కళాపరిషత్తు

ఈ 24,25,26 లలో పై పరిషత్తువారి సభలు శ్రీరంగయ్య అప్పారావు బహద్దర్ (ఉయ్యూరు కుమారరాజా) గారి అధ్యక్షతను గుడివాడలో జరుగుతవి. నాటక ప్రదర్శనపు పోటీలు, భరతనాట్యాలు, కళావిమర్శన నటులకు, పండితులకు సన్మానాలు మున్నగునవి జరుగుతవి. ఎల్లరూ మహాసభకు దయచేయ ప్రార్థన అని పరిషత్ కార్యదర్శి యర్రాప్రెగడ మాధవాచారిగారు తెలుపుతూన్నారు.

అద్దకం పరిశ్రమకు తగినగుడ్డ సప్లయి

బందరులో టెక్స్‌టయిల్ కమిషనర్‌కు విజ్ఞప్తి

బందరు, డిసెంబరు 18: రాష్ట్రీయ టెక్స్‌టయిల్ కమిషనరు ఎన్. వెంకటేశ్వరన్ గారు నిన్న ఇక్కడికివచ్చారు. కాశీనాథుని పూర్ణమల్లి కార్జునుడుగారి అధ్యక్షతను సభ జరిగింది, బట్టలవర్తకసంఘ తరఫున టి. నాగపోతరావుగారు స్వాగతపత్రాన్ని సమర్పించారు.

చిట్టా బాలకృష్ణశాస్త్రిగారు బందరు పట్టణము కలంకారి, చేనేత పరిశ్రమలచారిత్రికంగా పేరుగాంచినది. ఆ పరిశ్రమ ప్రస్తుత ఇబ్బందులను అధికారులు త్వరితంగా తొలగించాలి అన్నారు. కె. వెంకటరత్నం (వర్తక సంఘ కార్యదర్శి) గారు, ప్రస్తుతం ఇవ్వబడుతూన్న గుడ్డ, నూలు వర్తకులకు ఖర్చులకు సరిపోవడంలేదు. ఇక్కడికి ముతకగుడ్డే సప్లయి చేయబడుతూన్నది. ప్రస్తుతం సప్లయి కొంబడుతూన్న మిల్లు ధోవనులు చీరలు ఈ ప్రాంతీయుల వాడుకకు తగినవి గాలేవు. ఇక్కడి వర్తకులు అద్దకంలో వ్యాపారం చేస్తూన్నారు. ఈ పరిశ్రమకు గూడా తగినంత గుడ్డ సప్లయి చేయాలి. నూలులేని కారణాన చాల చేనేత మగ్గాలు పనిలేక ఉన్నవి; అని చెప్పారు. వెంకటేశ్వరన్ గారు సమాధానం చెబుతూ కంట్రోలు విషయాలను వివరించారు. సాధ్యమైనంత త్వరలో కంట్రోలు పోతుంది అని చెప్పారు. నూలు పరభాగా కోటాలను గూర్చి చెబుతూ, ఈ సంక్రాంతికి ఆంధ్ర జిల్లాలకు ఎక్కువగుడ్డ సప్లయి చేయబడుతుందిఅని చెప్పారు. కలంకారీ పరిశ్రమను గూర్చి చెబుతూ, వీలున్నంతసహాయాన్ని ఈ పరిశ్రమకు చేస్తామని చెప్పారు. సేసు లక్ష్మీనారాయణగారు కలంకారీ విషయంలో ఒక పిటిషన్‌ను దాఖల్ చేశారు. పిటీషనుకు సమాధానం చెబుతూ వెంకటేశ్వరన్ గారు కలంకారీ పరిశ్రమ వెనకబడకుండా చేయడమే మా ఆశయం. ఈపరిశ్రమకు సంబంధించిన కొన్నినాటకు ఒక్కొక్కదానికి రెండేసిచేట్ల మిల్లుగుడ్డ సప్లయి అయ్యే ఏర్పాటు చేశాము. కలంకారీ గుడ్డకు పెస్సనూర్కు వర్తించదు. కలంకారీగుడ్డ వ్యాపారానికి ప్రత్యేకంగా పైసెన్సులేనిదే అమ్మకూడదు; అని చెప్పారు. బట్టల వర్తక సంఘంవారు అల్పాహారమిందు చేశారు.

పెడన చేనేత కార్మికులు

పెడన, డిసెంబరు 18: రాష్ట్రీయ టెక్స్‌టైల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వరన్ గారు యివాళ యిక్కడికి వచ్చారు. జిల్లా చేనేతపారిశ్రామిక సంఘంవారు అధికారులకు నాయకులకు సన్మానం అల్పాహారవిందూ చేశారు. కమిషనరుగారు మగ్గాలను తనిఖీచేశారు. ప్రగడకోటయ్యగారి అధ్యక్షతను సభజరిగింది. చేనేత పారిశ్రామిక సంఘుతంపునకార్యదర్శి పేరి సెట్టి పాపకాలుగారు విజ్ఞప్తిని అందజేశారు. దానికి సమాధానం చెబుతూ జిల్లాసంఘంవారు కోరిన న్యాయమైన కోరికలను వెంటనే అమలుపరుస్తామని కమిషనరుగారు చెప్పారు. చేనేత పరిశ్రమకు మిల్లు పోటీనుంచి రక్షణ ఇచ్చే విషయం ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు అని చెప్పారు. దేవాంగ బట్టల వర్తకుల సంఘం, చేనేతబట్టల నూలువర్తకుల సంఘం వారలు విజ్ఞప్తులను ఇచ్చారు. కమిషనరుగారు అనుకూల సమాధానాలను ఇచ్చారు. భట్ట కుమార స్వామి వందన వాచకంతో సభముగిసింది.

కీ॥ శే॥ వల్లభనేని రామకృష్ణకవిగారు

కోకంటి దుర్గా మల్లికార్జునరావుగారు పామర్రునుంచి ఇలా తెలుపుతున్నారు: గుడివాడతాలూకా జమీగొల్వేపల్లి పోస్టు వ్యులు వల్లభనేని రామకృష్ణకవిగారు ఈ 13 వ స్వర్గస్థులయినారు. వీరు విద్వత్కవులు. రెండు నాటకములను, హరికథను రచించారు. వీరి ఆత్మకు శాంతి చేకూరుగాక.

మదరాసు రేడియో

డిసెంబరు 25 మంగళవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; సా॥ 6-40 మంటపాల వెంకటేశ్వరరావు. మ॥ 2-10; సా॥ 6-0 హెచ్. వి. రామారావు (వీణలు) సా॥ 4-30 జయశంకరి (వీణ) సా॥ 5-30 తమిళనైవేద్య సంగీత సమావేశం పచ్చేరి ప్రసారం. సా॥ 7-30 యం. యం. పంపాపతిదేశికర్ విద్యుచ్ఛక్తి కీర్తనలు. రా॥ 8-0; 8-45 వి. వెంకటగిరియప్ప (వీణ) రా॥ 8-30 రాజుగారి క్రిస్‌మస్ సందేశం. రా॥ 9-40 క్రిస్‌మస్ సంగీతం.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; సా॥ 7-30 తెలుగులోపాటలు. సా॥ 6-40 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 తిరువాశియరై పోరవులు (నాగస్వరం) సా॥ 5-30 మదరాసులో వరె. సా॥ 7-15; రా॥ 8.0 టి. యస్. శివసుబ్రహ్మణ్యపిళ్లై. రా॥ 8-30 రాజుగారి క్రిస్‌మస్ సందేశం. రా॥ 9-45 అన్నపది.

చీరాల గుంటూరు బస్సు సౌకర్యం

చీరాల, డిసెంబరు 18: జనవరి 1 నుంచీ చీరాలనుండి పొన్నూరుకు పోయే బస్సులు గుంటూరుదాకా పోవటానికీ, రావటానికీ, చార్జీ మైలుకు అర్ధణా చొప్పున వసూలు చేయటానికీ ఏర్పాటు జరిగినట్లు పొన్నూరు చీరాల బస్సుయజమానుల సంఘాధ్యక్షులవల్ల తెలిసినది. (స్వ. వి)

శ్రీ పునర్వివాహ సంఘానికి విరాళాలు

ఏలూరు, డిసెంబరు 18: నరసాపురంలోని శ్రీ పునర్వివాహ సహాయకసంఘం (వితంతు శరణాలయం) కార్యదర్శి ఏ. ఎస్. చెట్టిగారు సంఘధనవ నిమిత్తం ఇక్కడికి వచ్చారు. కనిగొళ్ల జనార్దనస్వామిగారు వెయ్యిరూపాయలు, జొన్నలగడ్డ శేషంతలాదేవిగారు తమభర్త స్వర్గీయ సీతారామశెట్టిగారి స్మారకచిహ్నంగా రు 600 లు విరాళా లిచ్చారు.

బియ్యం కొరత

నిడుబ్రోలు, డిసెంబరు 18: ఈ తముక్కల, వాడరేవు (కోస్తా ప్రాంతాలు) ప్రాంతాలలో బియ్యం సప్లయిలేక ప్రజలు అవస్థపడుతూన్నారు. మనిషికి, నెలకు 2 సోలల బియ్యం సప్లయి చేయబడుతున్నది. ధరలు విపరీతముగా ఉన్నవి. కొనలేక, తింటికిలేక, బీదలు బాధపడుతూన్నారు. ఈ విషయాన్ని రంగాగారు ఇండియా ప్రభుత్వం అసిస్టెంట్ ఫుడ్ మెంబర్ గారికి వ్రాసి, విచారించి తగినంత బియ్యం సప్లయి అయ్యేటట్లుచేసి బీదలకష్టాలను నివారణ చేయాలని కోరారు.

సవరణ

శనివారంపత్రికలో రాజమహేంద్రవరములో జరిగిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘంలో పార్లమెంటరీబోర్డు పునర్నిర్మాణంగురించిన అధికారతీర్మానం 97-81 వోట్లతో ఆమోదింపబడినట్లు ప్రకటితమైనది. అధికార తీర్మానానికి రంగాగారు ప్రతిపాదించిన సవరణ 81-97 వోట్లతో వీగిపోయిందని పాఠకులుగమనింపప్రార్థన.

ఒక అద్భుత సృష్టి

వ్యాజిక్ ఉంగరం

ఇది యింద్రజాల మహిమతో తయారు చేయబడినది. ఈ ఉంగరం ధరిస్తే అన్ని విషయాల్లో జయం పొందుతారు. దుష్టగ్రహముల బాధవుండదు. దీనివల్ల యితరులు వశ్యులగుదురు. ప్రేమ, వ్యాజ్యము, వుద్యోగములలో జయము కలుగును. చాలధనము సంపాదించెదరు. ఇది అంగరక్షగా పని చేయును. ఒకసారి వాడిచూచి దీని అద్భుత ఫలితములను మొదటి రాత్రికే చూడుడి.

ధర రు. 2-4-0, పోస్టేజి అ. 12 లు.

7 (2-102)

Prof. J. P. GUPTA,
Beet No. 39, LAHORE.

AC-1-TG

నియమిత పరిమితికి మించకుండ
ఎంతవరకు కొనగలరో
అంతవరకు కొనవలసినదని
రిజర్వు బ్యాంకు గవర్నరుగారు చెప్పుచున్నారు

"ముందుకలిగే అవసరాలకు డబ్బు దాచుకొనగోరే సామాన్య ప్రజలకు ఇండియా గవర్నమెంటువారిచే జారీచేయబడిన నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లకంటె మెరుగైనట్టియు భద్రమైనట్టియు పెట్టుబడిపద్ధతి లేదు. నిజముగా అవి యెంతో చక్కని పెట్టుబడిమార్గ మగుటవల్లనే యే ఒక మనిషిగాని రూ.5,000ల విలువకు మించి వాటిని కొనుటకు అంగీకారము ఇవ్వబడుటలేదు. ఈ పరిమితికి మించకుండ మీరెంతవరకు కొనగలరో అంతవరకు కొనవలెననే నా సలహా"

C. D. Deshmukh

సర్ చింతామణి దేశముఖ్
సి. ఐ. ఇ., గవర్నర్,
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

చూచియు చూడడముతో తెలిసే విషయములు.

1. మీరు నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లను 5, 10, 50, 100, 500, 1,000 లేక 5,000 రూపాయలకు కొనవచ్చును.
2. రూ. 5000 లకు మించియే ఒక మనిషియు కొనుటకు వీలులేదు. ఇవి మొంతో ప్రభద్రమైనవి. అందువల్ల వీటిని రేషనుచేయడ (బద్దెముగా యివ్వడ) మైనది. అయితే, యిద్దరు కలిసి రూ. 10,000 లకు కొనవచ్చును.
3. 12 సంవత్సరములలో వీటి విలువ 100-కి 50 వంతులు పెరుగును. పెట్టుబడిచేయు ఒక్కొక్క రూపాయ, రూ 1-8-0 లు అవుతుంది.
4. వీటి కాలము పూర్తియగునప్పటికి వాటికి 100-కి 4½ వంతున సాధారణ వడ్డీ గిట్టుతుంది.
5. వచ్చే వడ్డీమీద ఇన్‌కంటాక్సు కట్టనవసరము లేదు.
6. 2 సంవత్సరములు దాటిన తరువాత వీటిని రొక్కమునకు మార్చుకొనవచ్చును. (5 రూపాయల సర్టిఫికేట్ల విషయములో, 8 మాసములు దాటిన దాలును) వాటి కాలము పూర్తిఅయ్యేవరకు వాటిని ఉంచుకొన్నట్లయితే నుంచిది.
7. కొద్దికొద్దిగా దాచుకోగలవారు 1 రూపాయకు, 8 అణాలకు లేక 4 అణాలకు సేవింగ్స్ స్టాంపులను కొనవచ్చును. ఇట్లుకొనగా కొనగా స్టాంపుల మొత్తము 5 రూపాయలయినపుడు, వాటికి బదులుగా ఒక సర్టిఫికేటును పుచ్చుకొనవచ్చును.
8. సర్టిఫికేట్లు, స్టాంపులు రెండు కూడా పోస్టాఫీసులలోగాని, గవర్నమెంటువారిచే నియమింపబడిన అధికారముపొందిన యేజెంట్ల వద్దగాని, సేవింగ్స్ బ్యూరోలలోగాని పొందవచ్చును.

మీ డబ్బుతో 100-కి 50 వంతులు లాభము వచ్చునట్లు చేసికొనుడు.

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లను కొనుడు